# నీలగిరి వార్త

మన కోసం మన వార్త

03

సోమవారం
02.02.2026


# " పేద సామాన్య ప్రజలను విస్మరించిన కేంద్ర బడ్జెట్

- ధర్మ సమాజ్ పార్టీ జిల్లా నాయకులు బొంకూరి రాజు

**ఎల్కతుర్తి నీలగిరి వార్త ప్రతినిధి:**




భారత పార్లమెంటులో కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన 202627 కేంద్ర బడ్జెట్‌లో దేశ జనాభాలో మెజారిటీగా ఉన్న పేదలు, కార్మికులు, బలహీన వర్గాల ప్రజల ఆర్థిక అభివృద్ధికి ఎలాంటి భరోసా లేకుండా రూపొందించారని ధర్మ సమాజ్ పార్టీ జిల్లా నాయకులు బొంకూరి రాజు విమర్శించారు ఎల్కతుర్తి మండల కేంద్రంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ పేద ప్రజల అభ్యున్నతికి కీలకమైన ప్రభుత్వ విద్యారంగానికి మొత్తం బడ్జెట్‌లో కేవలం 2.5 శాతం మాత్రమే కేటాయించడం వల్ల పేద వర్గాలకు నాణ్యమైన విద్య దూరమవుతోందన్నారు అలాగే వైద్య రంగానికి కూడా కేవలం 2 శాతం మాత్రమే నిధులు కేటాయించడం ద్వారా సామాన్య ప్రజలకు మెరుగైన వైద్యం అందుబాటులో లేకుండా చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు ఈ కేంద్ర బడ్జెట్ విద్యా, వైద్య రంగాల్లో ప్రైవేట్ కార్పొరేట్ సంస్థలను ప్రోత్సహించే విధంగా ఉందని విమర్శించారు విద్య, వైద్య రంగాలకు కనీసం 15 శాతం నిధులు కేటాయిస్తేనే పేద వర్గాలకు న్యాయం జరుగుతుందన్నారు గ్రామీణ నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పన కోసం ఈ బడ్జెట్‌లో ఎలాంటి ప్రత్యేక కేటాయింపులు లేవని మరోవైపు ప్రైవేట్ కార్పొరేట్ పరిశ్రమలకు మాత్రం అనేక రాయితీలు మినహాయింపులు ఇచ్చారని అన్నారు గ్రామీణ వ్యవసాయ రంగ అభివృద్ధికి కూడా నామమాత్రపు నిధులే కేటాయించారని విమర్శించారు పేదలు, కార్మికుల ఆర్థిక స్వావలంబనకు ఈ బడ్జెట్‌లో ఎలాంటి ప్రోత్సాహకాలు లేవని సామాజిక న్యాయం, పేదరిక నిర్మూలన లక్ష్యాలకు ఉపయోగపడని ఈ బడ్జెట్ సామాన్య ప్రజలకు ఊరటనివ్వలేదని బొంకూరి రాజు అన్నారు.

# విద్యార్థులు కష్టపడి కాకుండా ఇష్టపడి చదవాలి

- ఖేడ్ మైనార్టీ బాలుర గురుకులంలో ఘనంగా

ఫేర్ వెల్ పార్టీ సమావేశం .

**నీలాగిరి వార్త నారాయణఖేడ్ ఫిబ్రవరి 1:**

విద్యార్థులు కష్టపడి కాకుండా ఇష్టంగా చదువుకుని తల్లీదండ్రుల పేర్లను ఉపాధ్యాయల పేర్లను నిలబెట్టాలని నారాయణఖేడ్ ఎసై శ్రీశైలం అన్నారు. శనివారం నారాయణఖేడ్ మైనార్టీ బాలుర గురుకుల పాఠశాలలో ఫేర్ వెల్ పార్టీ కార్యక్రమాన్నికి ముఖ్య అతిథిగా హాజరయ్యారు ఈ సందర్భంగా ఎసై శ్రీశైలం,కళాశాల ప్రిన్సిపాల్ గజ్వాడ రాములు, మాజీ ప్రిన్సిపాల్ ఎం.డి . ఖాదర్ లు మాట్లాడుతూ విద్యార్థి దశ ఎంతో కీలకం అన్నారు. విద్యార్థుల బాగా చదువుకుని (గోల్) లక్ష్యన్నీ ఎంచుకోవాలన్నారు.కాగా విద్యార్థులు డాన్స్‌లు, సాంస్కృతిక కార్యక్రమాలు మరియు ప్రసంగాలతో అందరినీ అలరించారు. ప్రతిభ చూపిన విద్యార్థులకు బహుమతులు కూడా అందజేశారు.ఈ కార్యక్రమంలో కళాశాల ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు .




# వీరనారాయణపూర్‌లో విషాదం కెనాల్‌లో పడి బాలుడు మృతి

**ఎల్కతుర్తి నీలగిరి వార్త ప్రతినిధి:**



ఎల్కతుర్తి మండలం వీరనారాయణపూర్ గ్రామ పరిధిలో ఉన్న ఎస్సారెస్పీ కెనాల్‌లోనీ డిబిఎం20 డ్రెయిన్ వద్ద చేపలు ఉన్నాయని తొంగి చూసే సమయంలో ప్రమాదవశాత్తు కెనాల్‌లో పడి చదిరం శశివర్ధన్ (వయస్సు 5 సంవత్సరాలు) అనే బాలుడు మృతి చెందిన విషాద ఘటన జనవరి 31 సాయంత్రం 4 గంటల సమయంలో చోటు చేసుకుంది మృతుడి తల్లిదండ్రులు చదిరం అనూష ప్రశాంత్ దంపతులు జీవనోపాధి నిమిత్తం గత ఐదు సంవత్సరాలుగా హైదరాబాద్ పట్టణంలో నివసిస్తున్నారు వీరికి ఇద్దరు కుమారులు ఉండగా కుటుంబ సభ్యులంతా మేడారం జాతరకు హాజరయ్యేందుకు స్వగ్రామమైన వీరనారాయణపూర్‌కు వచ్చిన క్రమంలో ఈ దుర్ఘటన చోటు చేసుకుంది శశివర్ధన్ ఇంటి సమీపంలోని కెనాల్ వద్ద ఆడుకుంటూ నీటిలో చేపలు కనిపించడంతో వాటిని చూడాలని తొంగి చూసే సమయంలో కాలుజారి కెనాల్‌లో పడిపోయినట్లు సమాచారం ఈ ఘటనను బాలుడి సోదరుడు చదిరం హర్షవర్ధన్ (వయస్సు 9 సంవత్సరాలు) ప్రత్యక్షంగా చూసి భయంతో ఇంటికి వచ్చి కుటుంబ సభ్యులకు విషయం తెలియజేశాడు విషయం తెలిసిన కుటుంబ సభ్యులు వెంటనే కెనాల్ వద్దకు చేరుకొని గాలింపు చేపట్టగా కొద్ది దూరంలో చెట్ల పొదల మధ్య ఇరుక్కొని ఉన్న శశివర్ధన్‌ను స్థానికులు గుర్తించారు అనంతరం అతడిని బయటకు తీసి ఆటోలో హుజూరాబాద్ ఏరియా ఆస్పత్రికి చికిత్స కోసం తరలించగా అక్కడ డాక్టర్లు పరిశీలించి అప్పటికే మృతి చెందినట్లు నిర్ధారించారు ఈ ఘటనపై బాలుడి తల్లి పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు అందజేశారు ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు ఈ విషాద ఘటనతో వీరనారాయణపూర్ గ్రామంలో తీవ్ర విషాదఛాయలు అలుముకున్నాయి.

# భువనగిరిలో టిఆర్ఎస్ శ్రేణుల నిరసన

**నీలగిరి వార్త యాదాద్రి భువనగిరి మండలం ఫిబ్రవరి 01**

యాదాద్రి భువనగిరి జిల్లా తెలంగాణ మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ పై సిట్ విచారణ నివసిస్తూ భువనగిరిలో బీఆర్ఎస్ శ్రేణులు భారీ నిరసనను చేపట్టాయి. ప్రభుత్వం కక్ష సాధింపు చర్యలకు చేపడుతుందని మాజీ ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి అన్నారు.పట్టణ కేంద్రంలో నిరసన కార్యక్రమం చేపట్టి ప్రభుత్వానికి వ్యతిరేకంగా పెద్ద ఎత్తున ధర్నా నిర్వహించినారు.ఇట్టి నిరసన కార్యక్రమంలో కార్యకర్తలను పోలీసులు అడ్డుకోవడంతో కాసేపు ఉద్రిక్త వాతావరణం నెలకొంది. విచారణ పేరుతో కేసీఆర్ ను వేధిస్తే తీవ్ర పరిణామాలు ఉంటాయని కాంగ్రెస్ నాయకులను హెచ్చరిస్తూ సి ఎం దిష్టి బొమ్మను దగ్ధం చేసారు.

# బీఆర్ఎస్ హయాంలో వేసిన కమిషన్ నాన్చుతున్న కాంగ్రెస్

- ఆరు నెలల్లో ఇస్తామన్న హామీ అమలులో ఏమైంది?
- ముఖ్యమంత్రి ఒప్పుకుంటేనే నివేదిక ఇస్తారా?
- రగిలిపోతున్న ఉద్యోగులు, ఉపాధ్యాయులు సంఘాలు
- 51 శాతం ఫిట్‌మెంట్ ఇవ్వాలని ఉద్యోగ సంఘాలు డిమాండ్- పీఆర్సీకోసం తెలంగాణ ప్రభుత్వ ఉద్యోగుల ఎదురుచూపులు









**(ప్రత్యేకప్రతినిధి నీలగిరివార్త)**

అధికారంలోకి వచ్చిన ఆరు నెల్లలో కొత్త పీఆర్సీ అంటూ హామీ ఇచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం రెండు సంవత్సరాలు దాటు తున్నా పట్టించుకోకుండా తాత్సారం చేస్తు న్నదని ఉద్యోగ సంఘాలు మండి పడుతున్నాయి.కాంగ్రెస్ పార్టీ రాష్ట్రంలో అధికారంలోకి వచ్చి రెండేళ్లు దాటింది. ప్రభుత్వ ఉద్యోగులు, ఉపాధ్యాయులు, రిటైర్డు ఉద్యోగుల వేతనాల పెంపునకు సంబంధించి పే రివిజన్ కమిషన్ (పీఆర్సీ) నివేదిక సమర్పించడంలో అంతులేని ఆల స్యంపై ప్రభుత్వోద్యోగులు తీవ్ర ఆగ్రహా వేశాలు వ్యక్తం చేస్తున్నారు. రాష్ట్ర ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి నుంచి గ్రీన్ సిగ్నల్ లభిస్తే తప్ప పీఆర్సీ కమిటీ నివేదిక సమర్పించే పరిస్థితి లేదనే వాదనలు ఉద్యోగుల మధ్య చర్చల్లో వినిపిస్తున్నాయి.

**అధికారంలోకి వచ్చిన ఆరు నెలల్లో కొత్త పీఆర్సీ ప్రకటిస్తామన్న కాంగ్రెస్ పార్టీ హామీ పత్తా లేకుండా పోయిందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.**

కేసీఆర్ ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో పే రివిజన్ కమిషన్‌ను నియమించారు. అయితే ఎన్నికల్లోపు కమిషన్ తన నివేదికను సిద్ధం చేయలేదు. దీంతో తదుపరి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీపై పీఆర్సీ నివేదికను సిద్ధం చేయించి, అమలు చేయాల్సిన బాధ్యత పడింది. నిజానికి తాము అధికారంలోకి వచ్చిన ఆరు నెలల్లోనే కొత్త పీఆర్సీ కమిషన్‌ను నియమిస్తామని పీసీసీ ప్రెసిడెంట్ హోదాలో నేటి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హామీ కూడా ఇచ్చారు. కానీ రెండున్నరేళు దాటుతున్నా పీఆర్సీ విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వం అంతులేని తాత్సారం చేస్తున్నదని ఉద్యగులు బహిరంగంగానే విమర్శిస్తున్నారు.నిజానికి పీఆర్సీని 2013 జూలై నెలలో అమలు చేయాల్సి ఉండగా.. ఇప్పటికీ నివేదిక సిద్ధం కాలేదని అంటున్నారు. పెరుగుతున్న ధరలు,జీవన వ్యయాన్ని పరిగణనలోకి తీసుకుని వెంటనే పీఆర్సీ నివేదికను సిద్ధం చేసి సమర్పించేలా చర్యలు తీసుకోవాలని ఉద్యోగ సంఘాలు కోరుతున్నాయి.పీఆర్సీ కమిటీని కొనసాగించడం ద్వారా ప్రభుత్వానికి ప్రతినెలా లక్షల రూపాయల దుబారా తప్పితే మరో ప్రయోజనం లేదంటున్నారు.కాంగ్రెస్ సర్కార్ రాష్ట్రంలో కొలువు తీరిన సమయంలో పీఆర్సీ నివేదిక ప్రకారం వేతనాలు పెరుగుతాయని ప్రభుత్వ ఉద్యోగులు, ఉపాధ్యాయులు సంబురపడ్డారు. అసెంబ్లీ ఎన్నికల సమయంలో హామీ ఇచ్చిన విధంగా ఆరు నెలల్లో అమలు చేస్తారని ఎదురుచూసిన వారికి మొండి చెయ్యే మిగిలింది. వారి ఆశలను పీఆర్సీ కమిటీ అడియాసలు చేసింది. ఇప్పటి వరకు పీఆర్సీ కమిటీ తన నివేదికను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి సమర్పించలేదు. నివేదిక సమర్పించడానికి రెండు సంవత్సరాల గడువు అవసరమా? అని ఉద్యోగులు, ఉపాధ్యాయులు మండి పడుతున్నారుమాజీ ఐఏఎస్ అధికారి శివశంకర్ అధ్యక్షతన 2023 అక్టోబర్ 2వ తేదీన అప్పటి ముఖ్యమంత్రి కేసీఆర్ రెండో పే రివిజన్ కమిషన్‌ను ఏర్పాటు చేశారు. ఈ కమిటీలో సభ్యుడిగా మాజీ ఐఏఎస్ బీ రామయ్య ఉన్నారు. ఏప్రిల్ 2వ తేదీన 2024 న నివేదిక సమర్పించాలని గడువు నిర్ణయిస్తూ ఆదేశాలు జారీ చేశారు. ఇప్పటి వరకు ప్రతి ఆరు నెలలకు ఒకసారి చొప్పున మూడుసార్లు గడువు పొడిగించు కుంటూ వస్తున్నారు. తాజా గడువు కూడా వచ్చే నెలతో ముగియనున్నది. ఆ తరువాత కూడా మరో ఆరు నెలలు పొడిగించే సూచనలు ఉన్నాయన్న వార్తలు ఉద్యో గులు, ఉపాధ్యాయుల్లో ఆగ్రహాగ్నిని రాజే స్తున్నాయి. శివశంకర్ కమిషన్ తన నివేదికను సిద్ధం చేసిందని, ప్రభుత్వమే ఉద్దేశపూర్వకంగా నివేదికను స్వీకరిం చేందుకు కాలయాపన చేస్తున్నదన్న ఆరో పణలు వినిపిస్తున్నాయి. ఉపాధ్యాయులు 51 శాతం ఫిట్‌మెంట్ ఇవ్వాలని డిమాండ్ చేస్తుండగా, ప్రభుత్వం మాత్రం 30 శాతానికి పరిమితం చేయాలనే ఉద్దేంతో ఉన్నట్లు కన్పిస్తున్నది. ఉద్యోగుల డిమాండ్ ప్రకారం 51 శాతం ఫిట్‌మెంట్ అమలుచేస్తే రాష్ట్ర ఖజానాపై వార్షికంగా సుమారు రూ.12,750 కోట్ల భారం పడుతుందని ఆర్థిక శాఖలోని సీనియర్ అధికారులు చెబుతున్నారు. ప్రభుత్వం అనుకున్నట్లుగా 30 శాతం ఫిట్‌మెంట్ అమలు చేస్తే వార్షికంగా రూ.7,500 కోట్ల వరకు భారం ఉండనున్నది.

**ఇబ్బడిముబ్బడిగా అమలవుతున్న ఉచిత పథకాలు**

ఇప్పటికే రాష్ట్రంలో ఉచిత పథకాలు ఇబ్బడిముబ్బడిగా అమలవుతున్న పరిస్థితి. ఈ నేపథ్యంలో రాష్ట్రానికి వచ్చే ఆదాయం కంటే ఖర్చు అధికంగా మారింది. తీసుకు వచ్చిన అప్పులు సైతం హారతి కర్పూరంలా కరిగిపోతున్నాయి. వెరసి ఆర్థిక నిర్వహణ కడు దయనీయంగా మారింది. ఈ సంగ తిని పక్కనపెడితే ముఖ్యమంత్రి నుంచి గ్రీన్‌సిగ్నల్ రాకపోవడంతోనే పీఆర్సీ కమిషన్ నివేదిక సమర్పణకు బ్రేక్ పడిం దని ఉద్యోగులు చర్చించుకుంటున్నారు. ఇందులో ఫిట్‌మెంట్ ఎంత అనేదే కీలక అంశంగా చెబుతున్నారు. ప్రభుత్వ పెద్దలు సూచించిన విధంగా ఎంత శాతం అనే అంకె చేర్చడమే మిగిలి ఉందని, మొత్తం పని పూర్తయిందని తెలుస్తున్నది.42 శాతం ఫిట్‌మెంట్ వెంటనే ప్రకటించాలని ఉద్యో గులు డిమాండ్ చేస్తున్నారు. ఇప్పటికే పీఆర్సీ నివేదిక జాప్యంతో చాలా నష్టపో యారని, ఇప్పటికైనా వెంటనే నివేదిక ఇవ్వాలని తెలంగాణ గెజిటెడ్ అధికారుల సంఘం అధ్యక్షుడు ఏలూరి శ్రీనివాస్ రావు పీఆర్సీ కమిటీ చైర్మన్‌కు గతంలో వినతి పత్రం అందచేశారు. ఉద్యోగుల కనిష్ఠ వేతనం రూ.32వేలు, గరిష్ఠ వేతనం రూ.2,95,460గా ఖరారు చేయాలని కోరారు. తమ నివేదికలో కాంట్రిబ్యూటరీ పెన్షన్ విధానాన్ని రద్దు చేస్తూ పాత పెన్షన్ అమలు చేసేలా సిఫారసులు చేయాలని విన్నవించారు పలుసంఘాలు తమడి మాండ్లతో కూడిన వినతి పత్రాలను కమిటీ ఛైర్మన్ కు సమర్పించి రెండేళ్లు అవుతోంది. అయినా ప్రభుత్వం నుంచి ఇప్పటి వరకూ ఎలాంటి స్పందనలూ లేవు.వచ్చే నెలలో పీఆర్సీ గడువు ముగియనున్న నేపథ్యంలో మళ్లీ గడువుపొడిగిస్తారా? ఇలా ఎంత కాలం పొడిగించుకుంటూ వెళ్తారు?ఈ కథ కంచికి చేరేదెన్నడోనని ఉద్యోగులు ఆశగా ఎదురుచూస్తున్నారు.

# ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని అడ్డంగా ఇరికించిన కేసీఆర్?

- ఇప్పుడు ఫోన్ టాపింగ్ కేసులో కూడా కేసీఆర్ అదిరిపోయే స్కెచ్?
- బాపు చాణక్య వ్యూహం,తట్టుకోవడం కష్టమే?
- ఎక్కడ విచారణ పెట్టిన వస్తా పోలీస్ స్టేషన్ కు రమ్మన్నా వస్తా!
- కరెంటు తీగ కేసీఆర్ వ్యూహం పన్నితే ప్రత్యర్థి చుక్కలు చూడాల్సిందే!

**(ప్రత్యేకప్రతినిధి నీలగిరివార్త)**



తెలంగాణ మొట్టమొదటి ముఖ్యమంత్రి, కరెంటు తీగ కల్వకుంట్ల చంద్రశేఖర రావు వ్యూహం పన్నితే ప్రత్యర్థి చుక్కలు చూడాల్సిందే. ఇప్పుడు ఫోన్ టాపింగ్ కేసులో కూడా కేసీఆర్ అదిరిపోయే స్కెచ్ వేశారుఎర్రవెల్లిలోని తన ఫామ్ హౌస్ లో ఫోన్ టాపింగ్ కేసులో విచారణ చేపట్టాలని కేసీఆర్ వెల్లడించారు. రూల్స్ ప్రకారం 65 సంవత్సరాలు దాటిన వాళ్లను ఇంటి దగ్గరే , విచారణ చేయాలని కోర్టు చెబుతోందని కేసీఆర్ స్పష్టం చేశారు. కానీ రేవంత్ రెడ్డికి సంబంధించిన అధికారులు రెచ్చిపోయి ప్రవర్తించారు. నంది నగర్ లోని కేసీఆర్ నివాసంలోనే విచారణ చేస్తామని మొండి పట్టు పట్టారు. అయితే, ఈ నేపథ్యంలో కేసీఆర్ స్కెచ్ వేస్తే, కాంగ్రెస్ నేతలు ఇప్పుడు తలపట్టుకొంటున్న నేపథ్యం . మీరు ఎక్కడ విచారణ పెట్టిన నేను వస్తా పోలీస్ స్టేషన్ కు రమ్మన్నా వస్తానంటూ బాలయ్య డైలాగులు ఇచ్చి పడేశారు కేసీఆర్. ఎర్రవలి ఫామ్ హౌస్ లో కేసీఆర్ను విచారిస్తే ఎలాంటి గొడవ ఉండకపోయేది. ఇప్పుడు హైదరాబాద్ దాకా వచ్చి కెసిఆర్ విచారణ ఎదుర్కుంటే సినిమా వేరేలా ఉంటుంది. ఖవంవవ ఆర్ తో పాటు కేటీఆర్ ను కూడా ఈ ఫోన్ టాపింగ్ కేసులో విచారణ చేశారు. ఆ సమయంలో తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న గులాబీ పార్టీ నేతలు వాళ్లకు మద్దతుగా హైదరాబాద్ చేరుకున్నారు దీంతో హైదరాబాద్ లోని జూబ్లీహిల్స్ ప్రాంతం మొత్తం గులాబీమయం అయింది. ఇప్పుడు గులాబీ బాస్ కల్వకుంట్ల చంద్రశేఖరరావుహైదరాబాద్ వస్తే, విచారణ ఎదుర్కొంటే గులాబీ పార్టీకి సంబంధించిన కార్యకర్తలు తరలిరావడం గ్యారెంటీ. అదే జరిగితే మళ్లీ కెసిఆర్ ఊపు స్పష్టంగా కనిపిస్తుంది ఈ విచారణ అయిన తర్వాత మళ్లీ కేసీఆర్ ప్రెస్ మీట్ పెట్టి నాలుగు డైలాగులు వదిలితే రేవంత్ రెడ్డి ప్రభుత్వం మళ్ళీ ఇరుకున పడడం గ్యారెంటీ అంటున్నారు రాజకీయ విశ్లేషకులు. ఫోన్ టాపింగ్ కేసులో కూడా కేసీఆర్ అదిరిపోయే స్కెచ్

# శామీర్ పేట వద్ద కేసీఆర్‌కు పూలతో ఘన స్వాగతం



**- బీఆర్ఎస్ నేతలపై తప్పుడు కేసులు పెడుతున్నారని నిరసన**

**- సిట్ నోటీసులకు వ్యతిరేకంగా బీఆర్ఎస్ శ్రేణుల ఆందోళన**

(ప్రత్యేకప్రతినిధి నీలగిరివార్త)

సిట్ ముందుకు హాజరు కావడానికి వెల్లిన కేసీఆర్ కు శామీర్పేట వద్ద ఆ పార్టీ శ్రేణులు ఘన స్వాగతం పలికారు. తన ఫామ్ హౌస్ నుండి జూబ్లీహిల్స్ లోని నంది నగర్ లోని తన నివాసంకు వెళుతుండగా శామీర్ పేట వద్ద కేసీఆర్ కాన్వాయ్ ని ఆపి పూలతో స్వాగతం.అంతకుముందు కెసిఆర్ కు సిట్ నోటీసులు ఇవ్వడాన్ని నిరసిస్తూ ఆందోళన కార్యక్రమాన్ని నిర్వహించారు.

**బీఆర్ఎస్ నేతలపై తప్పుడు కేసులు పెడుతున్నారని నిరసన**

మొదట ర్యాలీని నిర్వహించి అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణను సాధించి పదేళ్లు సీఎంగా ఉన్న చంద్రశేఖర రావుకు సిట్ నోటీసులు ఇవ్వడాన్ని పూర్తిగా ఖండిస్తున్నామని తెలిపారు. సీఎం రేవంత్ రెడ్డికి పరిపాలన చేతకాక బీఆర్ఎస్ నేతలపై తప్పుడు కేసులు పెడుతున్నారని ఆరోపించారు. పాలనను గాలికి వదిలేసారని, సీఎం రేవంత్ రెడ్డి చర్యలను పూర్తిగా ఖండిస్తున్నామని తెలిపారు. సీఎం రేవంత్ రెడ్డికి ఓటుతోనే సమాధానం చెబుతామని హెచ్చరించారు.

## ఎన్నికల కోడ్ లో సీఎం ఫ్లెక్సీ దహనం

# యాదాద్రి జిల్లాలో బీఆర్ఎస్ నిరసన

**- భూదాన్ పోచంపల్లి నేతాజీ చౌరస్తాలో నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన**



ప్రత్యేకప్రతినిధి నీలగిరివార్త

రానున్న మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో రాష్ట్ర వ్యాప్తంగా ఎన్నికల కోడ్ అమలులో ఉన్నప్పటికీ, నిబంధనలను బేఖాతరు చేస్తూ ఆదివారం యాదాద్రి జిల్లా బీఆర్ఎస్ నాయకులు నిరసన ప్రదర్శన చేపట్టారు.పార్టీ పిలుపు మేరకు భూదాన్ పోచంపల్లి నేతాజీ చౌరస్తాలో నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన తెలిపారు. కాంగ్రెస్ కు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. అంతేకాకుండా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఫ్లెక్సీని దహనం చేసేందుకు ప్రయత్నించారు. సమాచారం అందుకున్న పోలీసులు తక్షణమే ఘటనా స్థలానికి చేరుకుని ఎన్నికల నిబంధనల దృష్ట్యా దిష్టిబొమ్మ దహనాన్ని అడ్డుకునేందుకు తీవ్రంగా ప్రయత్నించారు. పోలీసులకు, నిరసనకారులకు మధ్య వాగ్వివాదం చోటు చేసుకున్నప్పటికీ, చివరకు నిరసనకారులు ఫ్లెక్సీను దహనం చేశారు.

# నందినగర్ లో మూడున్నర గంటలుగా కొనసాగుతున్న విచారణ





**- తెలంగాణ భవన్ వద్ద పార్టీ శ్రేణులు ఆందోళన**

**- కేసీఆర్ ఇంట్లోని రెండో ఫ్లోర్ లోని గదిలో సిట్ విచారణ**

**- ఫోన్ ట్యాపింగ్ విచారణ సమయంలో కేసీఆర్ ఒక్కరికి మాత్రమే అనుమతి**

**- ఫోన్ ట్యాపింగ్ కేసులోఅనేక మంది మాజీఅధికారులు,నేతలవిచారణ**

(ప్రత్యేకప్రతినిధి నీలగిరివార్త)

హైదరాబాద్ లోని నందినగర్ లో కేసీఆర్ ను గత మూడు గంటలుగా విచారిస్తున్నారు. మధ్యాహ్నం మూడు గంటలకు ప్రారంభమయిన విచారణ ఇంకా కొనసాగు తుంది. మధ్యాహ్నం మూడు గంటలకు సిట్ అధికారులు తమ విచారణను ప్రారంభించారు.ఫోన్ ట్యాపింగ్ కేసులో ఇప్పటి వరకూ చేపట్టిన విచారణలో పెద్దాయన చెప్పడం వల్లనే తాము చేశామని చెప్పడంతో ఎవరా పెద్దాయన అనే కోణంలో దర్యాప్తు సాగుతుంది. కేసీఆర్ ఇంట్లోని రెండో ఫ్లోర్ లోని గదిలో సిట్ విచారణ కొనసాగుతుంది. విచారణ సమయంలో కేసీఆర్ ఒక్కరిని మాత్రమే అనుమతిచ్చారు.

**ఫోన్ ట్యాపింగ్ కేసులో.అనేక మంది మాజీ అధికారులు, నేతల విచారణ**

అయితే న్యాయసలహా అందించేందుకు మాత్రం న్యాయవాది రామచంద్రరావును మాత్రం విచారణలో ఉండేందుకు అనుమతించారు. ఫోన్ ట్యాపింగ్ కేసులో ఇప్పటికే అనేక మంది మాజీ ఉన్నతాధికారులు, నేతలను ప్రశ్నించారు. మాజీ మంత్రులు హరీశ్ రావు, కేటీఆర్ తో పాటు మాజీ ఎంపీ సంతోష్ కుమార్ లను కూడా విచారించారు. ఫోన్ ట్యాపింగ్ కేసులో కేసీఆర్ విచారణతో ముగిసే అవకాశముంది. అందువల్లనే దాదాపు మూడున్నర గంటల నుంచి కేసీఆర్ ను ప్రశ్నిస్తున్నారు. ఆయన ప్రతి ప్రశ్నకు సమాధానం చెబుతున్నారని అంటున్నారు.

**తెలంగాణ భవన్ వద్ద పార్టీ శ్రేణులు ఆందోళన**

మరొకవైపు కేసీఆర్ ను ఈ వయసులో ఇన్ని గంటల పాటు విచారిస్తారా? అంటూ తెలంగాణ భవన్ వద్ద పార్టీ శ్రేణులు ఆందోళనకు దిగాయి. నందినగర్ నివాసానికి వెళ్లేందుకు సిద్ధమయ్యాయి. అయితే అక్కడ పోలీసులు అడ్డుకున్నారు. రాజకీయ కక్షతోనే కేసీఆర్ ను వేధిస్తున్నారని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ నిరసనలకు తెలియజేస్తున్నారు. అయితే ఈ సందర్భంగా ఉద్రిక్తతలు చోటు చేసుకుంటున్నాయి. బీఆర్ఎస్ శ్రేణులను పోలీసులు అడ్డుకోవడంతో అక్కడ టెన్షన్ వాతావరణం నెలకొంది.

# ముగిసిన కేసీఆర్ సిట్ విచారణ సుమారు 5 గంటలపాటు ఎంక్వైరీ

**- నందినగర్ వెళ్లేందుకు ఒక్కసారిగా రోడ్డు పైకి రావటంతో ఉద్రిక్తత**

**- ఆధారాలను ముందుంచి కేసీఆర్ ను ప్రశ్నించిన సిట్ బృందం**

**- ఫోన్ ట్యాపింగ్ తో నాకేం సంబంధం అని ప్రశ్నించిన కేసీఆర్**

**- తప్పుడు కేసులతో ఇరుకున పడొద్దని సిట్ అధికకారులకు సూచన**

**- కేసీఆర్ నివాసంలో రెండో ఫ్లోర్ లో సిట్ బృందం విచారణ**



(ప్రత్యేకప్రతినిధి నీలగిరివార్త)

ఫోన్ ట్యాపింగ్ కేసులో మాజీ సీఎం కేసీఆర్ సిట్ విచారణ ముగిసింది. దాదాపు 5 గంటల పాటు (4 గంటల 50 నిమిషాలు) సిట్ అధికారులు కేసీఆర్ ను విచారించారు. ఆధారాలను ముందుంచి కేసీఆర్ ను సిట్ బృందం ప్రశ్నించినట్లు తెలుస్తోంది. ఫోన్ ట్యాపింగ్ కేసులో గతంలో సిట్ విచారణకు హాజరైన వారి స్టేట్ మెంట్ ఆధారంగా సిట్ అధికారులు కేసీఆర్ ను ప్రశ్నించినట్లు సమాచారం

**కేసీఆర్ నివాసంలో రెండో ఫ్లోర్ లో సిట్ బృందం విచారణ**

నందినగర్ లోని కేసీఆర్ నివాసంలో రెండో ఫ్లోర్ లో సిట్ బృందం కేసీఆర్ ను విచారించింది. ఫోన్ ట్యాపింగ్ తో నాకేం సంబంధం అని విచారణ అధికారులతో కేసీఆర్ అన్నట్లుగా తెలుస్తోంది. అంతేకాదు తప్పుడు కేసులతో ఇరుకున పడొద్దంటూ సిట్ కు కేసీఆర్ సూచించినట్లు తెలుస్తోంది. ఆదివారం మధ్యా హ్నం3 గంటల 10 నిమిషాలకు సిట్ అధికారులు ఈ విచారణ ప్రారంభించారు. 4 గంటల 50 నిమిషాల పాటు కేసీఆర్ ను ప్రశ్నించారు. విచారణను, కేసీఆర్ స్టేట్ మెంట్ ను వీడియో, ఆడియో రూపాల్లో రికార్డ్ చేసుకున్నారు అధికారులు. చాలా అంశాలకు సంబంధించి కేసీఆర్ నుంచి సమాచారాన్ని సేకరించే ప్రయత్నం చేశారు అధికారులు.విచారణ అనంతరం కేసీఆర్ స్టేట్ మెంట్ రికార్డ్స్, పలు ఫైళ్లు, ఎలక్ట్రానిక్ వస్తువులను 2 ట్రంకు డబ్బాల్లో తీసుకెళ్లారు. సిట్ విచారణ ముగిసిన తర్వాత హరీశ్ రావు, కేటీఆర్, ఆర్ ప్రవీణ్ లతో కేసీఆర్ సమావేశం అయ్యారు. విచారణ తర్వాత పరిణామాలపై గులాబీ బాస్ వారితో చర్చించారు.

**నంది నగర్ వెళ్లేందుకు ఒక్కసారిగా రోడ్డు పైకి రావటంతో ఉద్రిక్తత**

మరోసారి తెలంగాణ భవన్ వద్ద ఉద్రిక్తత వాతావరణం నెలకొంది. నంది నగర్ వెళ్లేందుకు ఒక్కసారిగా బీఆర్ఎస్ శ్రేణులు రోడ్డు పైకి వచ్చాయి. సీఎం రేవంత్ రెడ్డికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. నల్ల జెండాలు పట్టుకుని సీఎం డౌన్ డౌన్ అంటూ నినాదాలతో హోరెత్తించారు. బీఆర్ఎస్ శ్రేణులను పోలీసులు అడ్డుకోగా ఇరువర్గాల మధ్య తోపులాట జరిగింది. ఘర్షణ వాతావరణానికి దారితీసింది. పోలీసులు బారికేడ్లు ఎత్తివేయడంతో బీఆర్ఎస్ కార్యకర్తలు, కేసీఆర్అ అభిమానులు నందినగర్ వైపునకు వస్తున్నారు. నందినగర్ నివాసం నుంచి బయటకు వచ్చి.. అభిమానులకు అభివాదం చేశారు కేసీఆర్.

## దివ్య ఎంటర్ ప్రైజెస్, ఎం ఆర్ కె హోమ్ ఇంటీ రియర్స్ ప్రారంభోత్సవం

**- ప్రారంభించిన సీనియర్ నాయకులు ముప్వ సత్యనారాయణ, ప్రసాద్స్ ఫౌండేషన్ చైర్మన్ లయన్ డి ఎస్ ఆర్ కె ప్రసాద్..**

శేరిలింగంపల్లి నీలగిరి వార్త

మదినగూడలో ప్రసాద్స్ ఫౌండేషన్ సభ్యులు ఎం ఆర్ కే చౌదరి నూతన వ్యాపార సంస్థ దివ్య ఎంటర్ ప్రైజెస్, ఎం ఆర్ కె హోమ్ ఇంటీ రియర్స్ ను రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ముప్వ సత్యనారాయణ చేతులమీదుగా ప్రారంభోత్సవం చేశారు. ఈ కార్యక్రమంలో ప్రసాద్స్ ఫౌండేషన్ చైర్మన్ లయన్ డి ఎస్ ఆర్ కె ప్రసాద్ పాల్గొని ఎం.ఆర్.కే చౌదరి కి శుభాకాంక్షలు తెలియజేస్తూ అభివృద్ధిలోకి సంస్థ ఎదిగి ఆర్థిక పరంగా పరిపుష్టం కావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో యు. సాంబశివ రావు, వెంకట్రావ్, రావలా శ్రీనివాస్ చౌదరి, శ్రీకాంత్ చౌదరి, పెద్ద బాబు చౌదరి, భాస్కర్, ప్రసన్న, దివ్య, ఎం. జనిత్ చౌదరి, మోక్షిత, సన్నిత తదితరులు పాల్గొన్నారు.



## కుట్రలు కుతంత్రాలతో కేసీఆర్ చరిత్ర ను చేరపలేరు

**- బి ఆర్ ఎస్ పార్టీ శ్రేణుల నిరసన**

శేరిలింగంపల్లి నీలగిరి వార్త

తెలంగాణ తొలి ముఖ్యమంత్రివర్యులు కేసీఆర్ కి సిట్ నోటీసుల పేరుతో రేవంత్ రెడ్డి ప్రభుత్వం చేస్తున్న దుర్మార్గపు, అరాచక చర్యలకు వ్యతిరేకంగా శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని మక్త మహబూబ్ పేట్ లో భారీ నిరసన కార్యక్రమం చేపట్టిన బీఆర్ఎస్ శ్రేణులు కుట్రలు, కుతంత్రాలతో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం కేసీఆర్ ను అప్రదిష్ట పాలు చేసే కార్యక్రమాలను ప్రజలు గమనిస్తున్నారు అని వాటిని తిప్పికొట్టడానికి బి ఆర్ ఎస్ పార్టీ శ్రేణులు సన్నద్ధం అయ్యాయి అని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు తౌట్ రెడ్డి సంతోష్ రెడ్డి, బిఎస్ఎన్ కిరణ్ యాదవ్, రోజా, గోపరాజు శ్రీనివాసరావు, వాలా హరీష్, పార్నంది శ్రీకాంత్, నర్సింగరావు, సురేష్ గౌడ్, రాజు ముదిరాజ్ ఇతర నాయకులు పాల్గొన్నారు.



## కేసీఆర్ పై రాజకీయ వేధింపులకు వ్యతిరేకంగా తాండూరులో నిరసన

**- పట్టణంలోని ఇందిరా చౌక్ లో మానవహారం తో పాటు శాంతియుత నిరసన**

**- - బీఆర్ఎస్ శ్రేణులతో కలిసి పాల్గొన్న పైలెట్ రోహిత్ రెడ్డి**

తాండూరు,పిబ్రవరి 1 నీలగిరి వార్త :

కేసీఆర్ పై రాజకీయ వేధింపులకు వ్యతిరేకంగా తాండూరులో నిరసన చేపట్టారు. ఆదివారం పట్టణంలోని ఇందిరా చౌక్ లో మానవహారం తో పాటు శాంతియుత నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే రోహిత్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ పై కాంగ్రెస్ ప్రభుత్వ కక్ష్య పూరితంగా వ్యవహరిస్తోందని మండి పడ్డారు. ఎన్ని కుట్రలను చేసినా భయపడేది లేదని అన్నారు. కేసీఆర్ ను ఎవ్వరు భయపెట్టరలేరని అన్నారు. కాంగ్రెస్ పార్టీకి రోజులు దగ్గరపడ్డాయని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు రాజుగౌడ్, పట్లోళ్ల నర్సింలు, వెంకట్ రెడ్డి,శ్రీనివాస్ చారి, ఇర్షాద్, తదితరులు పాల్గొన్నారు.



## కేంద్ర బడ్జెట్ 202627తో తెలంగాణకు తీరని అన్యాయం

**- 9కేంద్ర ప్రభుత్వ వైఖరిపై మండిపడ్డ టీపీసీసీ ఉపాధ్యక్షురాలు ఆత్రం సుగుణక్క**

జన్నారం1ఫిబ్రవరి నీలగిరి వార్త

కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన 202627 కేంద్ర బడ్జెట్ తెలంగాణ ప్రజలను తీవ్రంగా నిరాశపరిచిందని టీపీసీసీ ఉపాధ్యక్షురాలు, కుమురం భీం ఆసిఫాబాద్ డీసీసీ అధ్యక్షురాలు ఆత్రం సుగుణక్క తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. తెలంగాణ రాష్ట్రానికి సరైన ప్రాధాన్యత కల్పించకపోవడం ఘోర అన్యాయమని ఆమె మండిపడ్డారు.సాగునీటి, రహదారి, విద్య, వైద్య రంగాలకు సంబంధించిన రాష్ట్ర ప్రధాన ప్రాజెక్టులకు కేంద్ర బడ్జెట్‌లో ఒక్క రూపాయి కూడా కేటాయిం చకపోవడం అత్యంత దురదృష్టకరమని విమర్శించారు. బడ్జెట్‌కు ముందు ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక మంత్రి మల్లు భట్టి విక్రమార్క గారు ఢిల్లీలో కేంద్ర ఆర్థిక మంత్రిని కలిసి తెలంగాణ ప్రాజెక్టుల కోసం ప్రత్యేక నిధులు కోరినా, కేంద్ర ప్రభుత్వం వాటిని పూర్తిగా విస్మరించిందని ఆరోపించారు.

# పటేల్ ప్రవీణ్ మరణం తీరని లోటు

- ఒక మంచి ధైర్యవంతుడిని కోల్పోయాం
- బీఆర్ఎస్ పార్టీకి చాలా నష్టం
- యువకులు వత్తిడికి లోను కావదు
- బతికి సాధించుకుందాం .క్షణికావేశం వద్దు
- మాజీ ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డి

**తాండూరు, పిబ్రవరి 1 నీలగిరి వార్త :**

పటేల్ ప్రవీణ్ మరణం తీరని లోటు అని మాజీ ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డి అన్నారు. తాండూరు పట్టణంలోని పైలెట్ రోహిత్ రెడ్డి క్యాంప్ కార్యాలయంలో బీఆర్ఎస్ నాయకులు ,వీరశైవ యువదల సభ్యులతో కలిసి ప్రవీణ్ పటేల్ చిత్ర పటానికి నివాళులు అర్పించి సంతాపం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తాండూరు యువతకు ఆదర్శప్రాయుడు..వీరశైవ యువదళ్ నాయకుడు..బీఆర్ఎస్ పార్టీ క్రియాశీలక నేత పటేల్ ప్రవీణ్ మరణం పార్టీకి తీరని లోటు అని మాజీ ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డి పేర్కొన్నారు. పార్టీ ఒక మంచి ధైర్యవంతుడిని కోల్పోయిందని అన్నారు. ప్రవీణ్ మరణంతో తాండూరు పట్టణంతో పాటు పెద్దేముల్ మండలాల్లో పార్టీకి తీరని నష్టం అని అన్నారు. అత్యంత ధైర్యవంతుడు పటేల్ ప్రవీణ్ ఆత్మహత్యకు దిగడం చాలా బాధాకరం అని అన్నారు. ఇదే విషయంపై పటేల్ ప్రవీణ్ కుటుంబ సభ్యులతో మాట్లాడడం జరిగిందని రోహిత్ రెడ్డి తెలిపారు. గత కొద్ది రోజులుగా పటేల్ ప్రవీణ్ తీవ్ర మానసిక వత్తిడిలో ఉన్నట్లు వారు తెలిపారని అన్నారు. అప్పు ఇచ్చిన వ్యక్తుల నుంచి తీవ్ర వత్తిడి వచ్చినట్లు కుటుంబ సభ్యుల ద్వారా తెలిసిందని అన్నారు. 10 శాతం వత్తిడికి అప్పులు ఇచ్చిన వ్యక్తులు తమ డబ్బును రాబట్టుకునేందుకు పటేల్ ప్రవీణ్ పై వత్తిడి



తేవడం ప్రారంభించినట్లు కుటుంబ సభ్యులు వివరించినట్లు రోహిత్ రెడ్డి తెలిపారు.మరోవైపు గత కొద్ది రోజులుగా ఒక కోర్టు కేసుకు సంబంధించి రాజకీయ పరంగా కూడా పటేల్ ప్రవీణ్ పై వత్తిడి కొనసాగుతున్నట్లు కుటుంబ సభ్యులు తెలిపారని వెల్లడించారు. నిత్యం ఫోన్లు చేయడం..కొందరు నేతలు ఇంటికి రావడం చేస్తున్నట్లు కుటుంబ సభ్యుల ద్వారా తెలిసిందని అన్నారు. కోర్టులో కేసును వెనక్కి తీసుకోవాలని రాజకీయ నేతలు వత్తిడి తీసుకువచ్చారని రోహిత్ రెడ్డి పేర్కొన్నారు. ఒకవైపు అప్పులు ఇచ్చిన వ్యక్తులు..మరోవైపు రాజకీయ నేతల వత్తిడితో మానసిక ఆందోళనకు గురైన పటేల్ ప్రవీణ్ ఆత్మహత్యకు ప్రయత్నించి ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మరణించినట్లు రోహిత్ రెడ్డి వెల్లడించారు. యువకులు వత్తిడికి లోను కావద్దు..బతికి సాధించుకోవాలని..క్షణికావేశం వద్దని రోహిత్ రెడ్డి సూచించారు. పటేల్ ప్రవీణ్ కుటుంబానికి పార్టీతో పాటు నేను అండగా ఉంటానని అన్నారు. చాలా కాలంగా పటేల్ ప్రవీణ్ మా కుటుంబంలో ఒకడిగా ఉంటూ వచ్చారని రోహిత్ రెడ్డి గుర్తు చేసుకున్నారు.

# కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో పలువురి ఆహ్వానం మేరకు వివిధ కార్యక్రమాలు పాల్గొన్న మాజీ శాసనసభ్యులు కూన శ్రీశైలం గౌడ్

**నీలగిరివార్త ప్రతినిధి (టి. రమేష్ ) కుత్బుల్లాపూర్:**

కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో పలువురి ఆహ్వానం మేరకు వివిధ కార్యక్రమాలు మాజీ శాసనసభ్యులు కూన శ్రీశైలం గౌడ్ పాల్గొన్నారు.కుత్బుల్లాపూర్ నియోజకవర్గ పరిధిలోని నిజాంపేట్ లో ఏనుగు శ్రీనివాస్ రెడ్డి ఆహ్వానం మేరకు శ్రీశ్రీశ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి కళ్యాణం సందర్భంగా మల్లికార్జున స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేసి స్వామివారు తీర్థప్రసాదం స్వీకరించారు, అనంతరం ఆలయ కమిటీ వారు శాలువాతో సత్కరించారు.అనంతరం మాట్లాడుతూ ఆ మల్లికార్జున స్వామి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని కోరుకున్నారు..అనంతరం రంగారెడ్డి నగర్ లో మహమ్మద్ షాకిర్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఉచిత ఆరోగ్య క్యాంపును సందర్శించి అక్కడున్న వైద్య సిబ్బందిని ప్రజలకు అందిస్తున్న చికిత్స వివరాలు అడిగి తెలుసుకున్నారు.ఈ ఉచిత మెడికల్ క్యాంపు ను ఏర్పాటు చేసిన నిర్వాహకుడు షాకీర్ ను శ్రీశైలం గౌడ్ అభినందించారు..అనంతరం నిర్వాహకులు శాలువాతో సన్మానించారు.పై కార్యక్రమలో కాంగ్రెస్ నాయకుడు బుచ్చి రెడ్డి గారు, మాజీ కార్పొరేటర్ ఏనుగు శ్రీనివాసరెడ్డి, నాగిరెడ్డి, కిరణ్, మరియు షాకీర్, ఖాజా బాయ్ ఇతర కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# కన్నుల పండువగా శ్రీ వెంకటేశ్వర కళ్యాణం, రథోత్సవం

- పెద్ద ఎత్తున తరలివచ్చిన భక్తులు

**తాండూరు, ఫిబ్రవరి 1 నీలగిరి వార్త:**

కన్నుల పండువగా శ్రీ వెంకటేశ్వర జాతర, రథోత్సవ కార్యక్రమం జరిగింది. తాండూర్ మండలం అంతారం గ్రామపంచాయతీ దస్తగిరి పేట గ్రామంలో శ్రీదేవి భూదేవి శ్రీ వెంకటేశ్వర జాతర ఉత్సవాలు ఆదివారం ఘనంగా జరిగాయి. పౌర్ణమి సందర్భంగా శ్రీ వెంకటేశ్వర కళ్యాణం తో పాటు రథోత్సవ కార్యక్రమం నిర్వహించారు. ఆలయ అర్చకులు రాఘవేందర్ చారి, సురేందర్ చారి ఆధ్వర్యంలో ఉత్సవాలు నిర్వహించారు. దస్తగిరిపేట్ అంతారం గ్రామం తో పాటు తాండూర్ పట్టణానికి చెందిన వ్యక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చారు. కళ్యాణోత్సవశీ, పల్లకి సేవ,రథోత్సవం అనంతరం అన్న ప్రసాదాలు స్వీకరించారు.



# కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతున్న ఈ ప్రభుత్వానికి రిటర్న్ గిఫ్ట్ ఇవ్వడం ఖాయం

- కేసీఆర్ నాయకత్వంలో రాబోయే రోజుల్లో ప్రభుత్వంలోకి రావడం ఖాయం....- బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్

**నీలగిరివార్త ప్రతినిధి (టి. రమేష్ ) కుత్బుల్లాపూర్:**

రెండేళ్ల కాంగ్రెస్ పాలనలో మా పార్టీ నాయకులపై విచారణలు చేయడం తప్పా ప్రభుత్వం చేసింది ఏమి లేదని బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ఆరోపించారు.చట్ట విరుద్ధంగా పసలేని కేసులతో విచారణపేరుతో బిఆర్ఎస్ అధినేత కెసిఆర్ ని ఇబ్బంది పెడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న కక్ష సాధింపు చర్యలను ఎండగడుతూ తెలంగాణ భవన్ వేదికగా విలేకరుల సమావేశంలో బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి .వివేకానంద్ ప్రభుత్వ పాలన, కక్ష సాధింపు చర్యలపై తీవ్ర స్థాయిలో మండి పడ్డారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ....కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన మొదటి రోజు నుంచి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాలనను గాలికి వదిలేసి మా అధినాయకుడు కేసీఆర్ ని, మా పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ని, మా నాయకులు హరీష్ రావు ని ఇబ్బందులకు గురి చేస్తూ కక్ష సాధింపుతో ఇబ్బందులకు చేయాలని చూడడమే తప్పా చేసింది ఏమీ లేదన్నారు కక్ష సాధింపు చర్యలకు ప్రభుత్వం పాల్పడుతుందని నిదర్శనంగానే చట్ట విరుద్ధంగా మా అధినాయకులు కెసిఆర్ గారికి నోటీసులు ఇచ్చి ప్రశ్నించడమే నిదర్శనం అన్నారు. స్పెషల్ ఇన్వెస్టిగేషన్ టీం (సిట్) ను ఏర్పాటు చేసిందే కేసీఆర్ గారిని, మా పార్టీ నాయకులను ఇబ్బంది పెట్టడానికే అని, ప్రభుత్వం ఏర్పడి మూడు రెండు సంవత్సరాలు పూర్తి చేసుకొని, మూడు సంవత్సరాలు కావస్తున్న ఇంకా ఫోన్ ట్యాపింగ్ కేసు ఏందిరా నాయనా అని ప్రజలు పెదవి విరుస్తున్నారని అన్నారు. అధికారంలో వచ్చిన వంద రోజుల్లో అమలు చేస్తామన్న ఆరు గ్యారంటీలు, 420 హామీలు ఏమైనాయి అని ప్రజలు అడుగుతా ఉన్నరు. మీరిస్తామన్న సంవత్సరం లోపు రెండు లక్షల ఉద్యోగాలు ఏమైనాయి అని అడుగుతా ఉన్నారు. ఈ విధంగా ప్రజలు ప్రశ్నిస్తున్నారని ప్రజల దృష్టిని మళ్లించేందుకు "డైవర్షన్ పాలిటిక్స్" ను చేస్తూ ప్రభుత్వం ఇలాంటి చర్యలకు పాల్పడుతుందన్నారు బి ఆర్ ఎస్ నాయకులను అప్రజా స్వామికంగా నిర్బంధం చేస్తూ నిర్బంధ కాండపు పాల్పడుతుంది ఈ ప్రభుత్వం. కెసిఆర్ గారికి ప్రజలు నీరాజనాలు పలుకుతా ఉంటే ఎక్కడికక్కడ వారిని నిర్బంధిస్తూ నిర్బంధ కాండకు పాల్పడుతుంది ఈ ప్రభుత్వం అన్నారు. చట్టంలో 65 ఏళ్ల పైబడిన ఎవరినైనా వారి ఇంట్లోనే విచారించవచ్చునీ హైకోర్టు, సుప్రీంకోర్టు తీర్పులు ఉన్నా ప్రభుత్వం వాటిని ఉల్లంఘిస్తూ అన్యాయంగా మా పార్టీ ఇబ్బందులకు గురిచేస్తూ కాంగ్రెస్ ప్రభుత్వం అడిస్తున్నట్టు సిట్ అధికారులు ఆడుతూ ప్రభుత్వం చేతిలో కీలు బొమ్మగా మారింది పోలీసు వ్యవస్థ అని ఆరోపణలు చేస్తా ఉన్నాను.మీరు మీ హద్దు దాటి, చట్టవిరుద్ధంగా కాంగ్రెస్ పార్టీ నాయకుల చేతిలో కీలు బొమ్మలుగా మారి రాత్రి వేళ్లలో నోటీసులు ఇచ్చే విధంగా ఎందుకు వ్యవహరిస్తా ఉన్నారు.అది కూడా ఇప్పుడు ముఖ్యమంత్రి గారు ఇక్కడ లేరు, ముఖ్య మంత్రి గారు చదువుకొనే సమయంలో చదువుకోకుండా ఇప్పుడు ఈ వయసులో చదువుకుంటున్నారు. ఆయనకు చదువు కంటే ఎక్కువ సంస్కారం అవసరం అని అన్నారు. ముఖ్యమంత్రి డైరెక్షన్లోనే సిట్ నాటకాలు ఆడుతా ఉన్నది. అక్కడ తెల్లారి నంక, ఇక్కడ రాత్రి అయినంక అది ఇంట్లో ఎవరులేని సమయంలో వచ్చి అంటిస్తా నోటీసు గోడకు అంటిస్తా ఉన్నారు. ఇది పోలీసు వారు చేస్తున్న దుశ్చర్య అని ఆరోపించారు.ప్రభుత్వం ఆహం కారపూరితంగా వ్యవహరిస్తా ఉన్నది. ప్రభుత్వానికి



తోడుగా పోలీస్ వ్యవస్థ పని చేస్తా ఉన్నది. కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా వైఫల్యమైనది. వారి వైఫల్యాలను కప్పిపుచ్చుకోవడానికి ఈ డైవర్షన్ పాలిటిక్స్ కు పాల్పడతా ఉన్నదని మున్సిపల్ ఎలక్షన్స్ నడుస్తా ఉంటే మమ్మల్ని ఇబ్బందుల గురిచేస్తూ ప్రజా క్షేత్రంలో తిరగకుండా ఉంచాలనే ఆలోచనతో వ్యవహరిస్తా ఉన్నదన్నారుఈ చర్యలన్నీ ముఖ్యమంత్రి సంకుచిత మనస్తత్వానికి దర్పణం పడుతా ఉన్నయి. రాజకీయాలు ఎప్పుడూ హుందా తనంగా చేయాలి గాని, సంకుచిత మనస్తత్వంతో కాదన్నారు ప్రభుత్వ పాలన అనేది ఈ విధంగా అరాచకాలు, నిర్బంధాలతో చేస్తామంటే రాబోయే రోజుల్లో ప్రజల్లో గుణపాఠం తప్పదని ప్రభుత్వాన్ని హెచ్చరిస్తా ఉన్నాను. పోలీసులు కూడా చట్టానికి లోబడి పనిచేస్తేనే మంచిది. రోజులు ఎప్పుడూ ఒకేలా ఉండవు. అధికారం అనేది వస్తా ఉంటది, పోతా ఉంటది, మారుతా ఉంటది. భవిష్యత్తులో వీటన్నింటిపై పోలీస్ వారు సమాధానం చెప్పాల్సి ఉంటదని మనవి చేస్తా ఉన్ననారు. ప్రభుత్వ వైఫల్యాలను కేంద్రంలోని సోషియో ఎకానమీ ఫోరం కూడా చెప్పింది. మేడిగడ్డను వెంటనే మరమ్మత్తులు చేయండి, కాళేశ్వరం ద్వారా తెలంగాణ సస్య శ్యామలం అయ్యిందని కేంద్ర ప్రభుత్వం చెప్పింది. ఇప్పటికైనా కాంగ్రెస్ ప్రభుత్వం ఈ ద్వంద వైఖరిని మానుకోవాలి, పోలీస్ శాఖ ద్వంద వైఖరిని మానుకోవాలి. ప్రజలను తప్పుదోవ పట్టించే డైవర్షన్ పాలిటిక్స్ మానుకోవాలని ఫోన్ ట్యాపింగ్ కేసులో ఆధారాలు లేవు, పసలేదు. బురద చల్లడంలో భాగంగానే ఈ నాటకాలని గత రెండేళ్ల కాలంలో కాళేశ్వరంపై పీసీ ఘోష్ కమిషన్, ఫోన్ ట్యాపింగ్ పై సిట్, ఫార్ములా ఈ పై ఏసీబీ కేసు, గొర్రెల పంపిణీపై విచారణ, విద్యుత్ కొనుగోళ్లపై విచారణ, ధరణి పై విచారణ, ఔటర్ రింగ్ రోడ్ పై విచారణ, బతుకమ్మ చీరలపై విచారణల పేర్లతో వీళ్లు ఎంక్వైరీ లు చేయడాన్ని ప్రజలు గమనిస్తా ఉన్నరు. అరిగిపోయిన పాట రికార్డ్ పాటలా ఎన్ని రోజులు ఈ ఫోన్ ట్యాపింగ్ కేసురా నాయనా అంటూ ప్రభుత్వాన్ని దుమ్మెత్తి పోస్తా ఉన్నారన్నారు.మీ వైఫల్యాలను, ప్రజలకు ఇచ్చిన హామీలను ప్రజల్లోనే ఎండగడతాం. ఇచ్చిన హామీలను అమలు చేసేదాకా ప్రజాక్షేత్రంలో ప్రభుత్వాన్ని నిలదీస్తూనే ఉంటాంఅన్నారు.కేసీఆర్ మా నాయకులు. నాయకులే కాదు, తెలంగాణ రాష్ట్రాన్ని సాధించేందుకు ప్రాణ త్యాగానికి సైతం సిద్ధపడ్డ మహానేత. వారికి తెలంగాణలోని ప్రతీ ఒక్కరు నేడు సంఘీభావం తెలుపుతా ఉన్నారు. కేసీఆర్ గారి నాయకత్వంలో రానున్న మూడేళ్లలో ప్రభుత్వంలోకి రావడం ఖాయం . ప్రభుత్వానికి రిటర్న్ గిఫ్ట్ ఇవ్వడం ఖాయం అని అన్నారు.

# దత్తాత్రేయ స్వామి కరుణా కటాక్షాల తో సర్వం సుభిక్షంగా ఉండాలి

- అన్ని దానాల కన్నా అన్నసమర్పణగొప్పది.
- మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ వర్త్య విఠల్ నాయక్.

**తాండూరు,పిబ్రవరి 1 :**

దత్తాత్రేయ కరుణా కటాక్షాలతో సర్వంసుభిక్షంగా ఉండాలని తాండూర్ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ వర్త్య విఠల్ నాయక్ పేర్కొన్నారు. ఆదివారం పౌర్ణమి సందర్భంగా ఘాన్ గాపూర్ లోని త్రివేణి సంగమంలో (ఎల్ ,ఎఫ్ ,ఎల్ హెచ్ ,ఎం కోకట్ ప్రధానోపాధ్యాయురాలు వర్త్య కిష్టమ్మ విటల్ నాయక్)దంపతులు నది స్నానం ఆచరించి దీపాలు వెలిగించారు.అనంతరం శ్రీ దత్తాత్రేయ స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామివారిని దర్శించు కున్నారు. ఆలయ ప్రధానార్చకులు వేదమంత్రో చ్చారణల తో ఆశీర్వదించి మరేన్నో ఉత్తమ పదవులు చేపట్టాలని మనసారా ఆశీర్వదించి తీర్థ ప్రసాదాలను అందజేస్తూ ఘనంగా సన్మానించారు. కార్తీక పౌర్ణమి సందర్భంగా ఆలయ ప్రాంగణంలో భక్తులకు వర్త్య విఠల్ నాయక్ దంపతులు కలిసి అన్నసమర్పణ నిర్వహించారు .ఈ సందర్భంగా మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ వర్త్య విఠల్ నాయక్ మాట్లాడుతూ పౌర్ణమిరోజు చేసిన పూజలు, దానధర్మాలు, పురాణ శ్రవణంతో జన్మజన్మల పాపాలు తొలగిపోతాయన్నారు. అన్నసమర్పణ కార్యక్రమం నిర్వహించినట్లు తెలిపారు. అన్ని దానాలకన్నా అన్నసమర్పణ గొప్పదన్నారు. అన్నం పరబ్రహ్మ స్వరూపమన్నారు.ప్రతి ఒక్కరు భక్తి భావాన్ని అలవర్చు కోవాలని సూచించారు. ప్రతి నెల పౌర్ణమి రోజు శ్రీ దత్తాత్రేయ స్వామిని దర్శించుకో వడం జరుగుతుందని వెల్లడించారు. ఈ ఆధ్యాత్మిక కార్యక్రమంలో ఆలయ పూజారులు రాజు , భక్తులు, తదితరులు ఉన్నారు.



# జి హెచ్ ఎం సి కార్పొరేటర్ గా బరిలో బలరామ్ యాదవ్

- ఎమ్మెల్యే గాంధీ కి అనుచరణ గణంతో వెళ్లి అవకాశం ఇవ్వాలని బలరామ్ యాదవ్ విజ్ఞప్తి

**శేరిలింగంపల్లి నీలగిరి వార్త..**

రాబోయే జి హెచ్ ఎం సి ఎన్నికల్లో గెలుపు గుర్రాల కే ఎన్నికల్లో పోటీచేసే అవకాశం ఉంటుందని శేరిలింగంపల్లి ఎమ్మెల్యే, రాష్ట్ర పి ఎ సి ఛైర్మెన్ అరేకపుడి గాంధీ అన్నారు. శేరిలింగంపల్లి నియోజకవర్గం లోని శ్రీ రామ్ నగర్ ఏ బ్లాక్ సంక్షేమ సంఘం అధ్యక్షులు బలరాం యాదవ్ 200మంది అనుచరులతో కలిసి ఎమ్మెల్యే గాంధీ నీ కలిసి తనకు రాబోయే జి హెచ్ ఎం సి ఎన్నికల్లో శ్రీ రామ్ నగర్ కార్పొరేటర్ గా పోటీచేసే అవకాశం ఇవ్వాలని కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోటీచేసే అవకాశం కాంగ్రెస్ అధిష్టానం చూస్తుందని తాను కేవలం ప్రతిపాదనలు చేసి పంపడం వరకే తన పాత్ర ఉంటుందని అన్నారు. నిరంతరం ప్రజల్లో ఉంటూ ప్రజలకు సేవచేసే వారికి పార్టీ తప్పకుండ అవకాశం ఇస్తుందని అన్నారు. ఈ సారి ఎన్నికల్లో పోటీచేసే అభ్యర్థుల సంఖ్య పెరుగుతుందని అన్నారు. ప్రజల్లో పేరు ఉండి గెలిచే అభ్యర్థులకు మాత్రమే పోటీచేసే అవకాశం ఉటుందని వివరించారు. నిరంతరం ప్రజల్లో ఉంటూ వారికీ అందుబాటు లో ఉన్నవారే గెలిచే ఎక్కువ అవకాశం ఉంటుందని అన్నారు. నేను ఇస్తామని చెప్పిన అధిష్టానం ఒప్పుకోదని వారుకూడా శాస్త్రీయంగా వారి సర్వేలో ఎవరూ విజయం సాధిస్తారో వారికే అవకాశం కల్పిస్తుందని వివరించారు. పని చేయండి ప్రజలకు అందుబాటుల్లో ఉంటూ వారి కష్టసుఖాల్లో భాగస్వాములై ప్రజా సేవకు అంకితం కావాలని బలరాం యాదవ్ కు సూచించారు. జి హెచ్ ఎం సి లో డివిజన్లు పెరిగే అవకాశాలు ఉన్నాయని అన్నారు. ఎన్నికలు మరో 6 నెలల సమయం ఉందని తెలిపారు. పార్టీ అన్ని విషయాలు పరిగణలోకి తీసుకోని గెలుపు



గుర్రాలకే జి హెచ్ ఎం సి ఎన్నికల్లో పోటీచేసే అవకాశం కల్పిస్తుందని తెలిపారు. కార్యక్రమంలో బలరాం యాదవ్ అనుచరులు సుమారు 200 మంది అభిమానులతో శ్రీరామ్ నగర్ బ్లాక్ నుంచి భారీ కన్వాయ్ తో ఎమ్మెల్యే స్వగృహానికి తరలివెల్లారు. దారిపోడవున బలరాం యాదవ్ కు అనుకూలంగా నినాదాలు చేస్తూ అనునాయులు ఎమ్మెల్యే గాంధీ ని కలసి బలరాం యాదవ్ కు కాంగ్రెస్ పార్టీ కార్పొరేటర్ గా అవకాశం కల్పించేలా సిఫారసు చేసే భాధ్యత మీరు తీసుకోవాలి గెలిపించుకుని తీసుకు వచ్చే బాధ్యత మాది అని తెలియజేశారు.

# ఆశీర్వదించండి - అండగా వుంటాను

- 38 వ వార్డులో ప్రచారం ప్రారంభం చేసిన కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి వై ఎల్ ఎన్ గౌడ్

**నీలగిరి వార్త, సూర్యాపేట:-**

సూర్యాపేట పట్టణంలోని 38వ వార్డులో కాంగ్రెస్ పార్టీ తరఫున నామినేషన్ వేసిన వైఎల్ ఎన్ గౌడ్ ఆదివారం ప్రచారం ప్రారంభించారు. వార్డులో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలతో కలిసి పెద్ద ఎత్తున ర్యాలీ తీశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తాను పోటీ చేయడానికి అవకాశం కల్పించిన ఎఐసిసి సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేణారెడ్డి , కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు పోతు భాస్కర్ కి , డిసిసి అధ్యక్షులు గుడిపాటి నర్సయ్య కు ధన్య వాదాలు తెలియజేశారు. తాను 1995 లో సూర్యాపేటలో ఈ వార్డులో కౌన్సిలర్ గా పనిచేసి అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేశానని, సిసి రోడ్ నిర్మాణం డ్రైనేజీ నిర్మాణం చేశానని, ఇంటింటికి నల్ల సౌక ర్యం కల్పించానని చెప్పారు. కరోనా సమ యంలో ప్రజలకు కూరగాయలు, నిత్యా వసర సరుకులు పంపిణీ చేశానని చెప్పా రు. ఈసారి గెలిపిస్తే తాను వార్డు ప్రజల అభివృద్ధి కోసం నిరంతరం పాటుప డతానని ఎవరికి ఏ కష్టం వచ్చినా తాను ఆదుకుంటానని , వార్డు అందుబాటులో



ప్రజలకు ఉంటానని, వార్డులో పెన్షన్ రాని వాళ్ళకి పెన్షన్లు ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం కోసం కృషి చేస్తానని చెప్పారు. వృద్ధులకు పెన్షన్లు వార్డులో ఇచ్చే విధంగా అధికా రులతో మాట్లాడి చర్యలు చేపడతామని అన్నారు. తనను వార్డు ప్రజలు ఆశీర్వ దించి గెలిపించాలని ఆయన ఈ సందర్భంగా విజ్ఞప్తి చేశారు.

# దేవరకొండ ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో కుక్క కాటు ఇంజక్షన్స్ కరువు

**దేవరకొండ నీలగిరి వార్త**

దేవరకొండ పట్టణంలోని మూడవ వార్డు శాలిబండ పరిధిలో గల అంజయ్య వెంచర్ వెళ్లే దారిలో పిచ్చి కుక్క బీభత్సం సృష్టిం చింది. తండ్రీకొడుకులపై ఒక్కసారిగా దాడి చేసి తీవ్రంగా గాయపరిచిన ఘటన స్థానికంగా కలకలం రేపింది. ఈ దాడిలో మొహమ్మద్ అబ్దుల్ గఫార్ (30), ఆయన కుమారుడు మొహమ్మద్ జహిద్ (7) తీవ్రంగా గాయపడ్డారు. ఆదివారం కుక్క కాటుకు గురైన బాధితులను కుటుంబ సభ్యులు హుటాహుటిన చికిత్స నిమిత్తం దేవరకొండ ప్రభుత్వ ఏరియా ఆసుపత్రికి తరలించారు. అయితే ఆసుపత్రికి వెళ్లిన బాధితులకు అక్కడి సిబ్బంది తీరుతో కోలుకోలేని షాక్ తగిలింది. బాధితులు ఆసుపత్రికి చేరుకున్న సమయంలో విధుల్లో ఉండాల్సిన డాక్టర్ అందుబాటులో లేకపోవడం గమనార్హం. అక్కడ ఉన్న నర్సులను సంప్రదించగా ఆసుపత్రిలో కుక్క కాటుకు సంబంధించిన ఇంజెక్షన్లు (యాంటీ రేబిస్ వ్యాక్సిన్) అందుబాటులో లేవని, పైగా మందుల సరఫరా కూడా నిలిచిపోయిందని నిర్లక్ష్యంగా సమాధానం ఇచ్చారు. ఇక్కడ వైద్యం సాధ్యం కాదని ప్రాణాలు కాపాడుకోవాలంటే వెంటనే నల్గొండ లేదా హైదరాబాద్‌కు వెళ్లాలని బాధితులకు ఉచిత సలహా ఇచ్చి చేతులు దులుపుకున్నారు. ఏడేళ్ల బాలుడు నొప్పితో విలవిలలాడుతున్నా కనీస చికిత్స అందిం చకుండా పంపేయడంపై స్థానికులు మండిపడుతున్నారు. అత్యవసర సమ యంలో మెరుగైన వైద్యం అందించి ప్రాణాలు కాపాడాల్సిన ప్రభుత్వ ఆసు పత్రిలో కనీసం ఇంజెక్షన్లు లేకపోవడంపై బాధితుల కుటుంబ సభ్యులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. పేదలకు అండగా ఉండాల్సిన ఏరియా ఆసుపత్రిలో ఇలాంటి దుస్థితి నెలకొనడంపై సర్వత్రా విమర్శలు వ్యక్తమవుతున్నాయి. ఇప్ప టికైనా జిల్లా కలెక్టర్ ఈ విషయంపై తక్షణమే స్పందించి విచారణ చేపట్టాలని బాధితులు డిమాండ్ చేస్తున్నారు. దేవరకొండ ఏరియా ఆసుపత్రిలో కుక్క కాటు ఇంజెక్షన్లు మరియు ఇతర అత్యవసర మందులు నిరంతరం అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని విధుల్లో నిర్లక్ష్యం వహించే సిబ్బందిపై కఠిన చర్యలు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు.

**ఆసుపత్రి సూపర్డెంట్ వివరణ**

యాంటీ రేబిస్ వ్యాక్సిన్ ఇంజక్షన్స్




ప్రస్తుతం ఆసుపత్రిలో అందుబాటులో లేవని జిల్లాకు సమాచారం అందించామని తెలిపారు.

# ఆశీర్వదించండి - అండగా వుంటాను

- ఏఐసిసి ఇంఛార్జి సెక్రటరీ విశ్వనాథన్

**నీలగిరి వార్త,సూర్యాపేట:-**

జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో సూర్యాపేట మున్సిపాలిటీ ఎన్నికల సమీక్ష సమావేశానికి ఏఐసీసీ ఇంచార్జి సెక్రటరీ విశ్వనాథన్ విచ్చేసారు. డీసీసీ అధ్యక్షులు గుడిపాటి నర్సయ్య అధ్యక్షతన నిర్వహిం చిన సమావేశంలో నాయకులు అందరూ ఏకాభిప్రాయం తో సూర్యాపేట మున్సి పాలిటీ పై కాంగ్రెస్ జెండా ఎగరాలని నాయకులందరి కలయిక చూస్తుంటే తప్పకుండా మున్సిపాలిటీ గెలుస్తామనే పూర్తి నమ్మకం వచ్చిందన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐసిసి సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేణారెడ్డి, రాష్ట్ర కాంగ్రెస్ సీనియర్ నాయకులు పోతు భాస్కర్, తెలంగాణ టూరిజం కార్పొరేషన్ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి , పిసిసి ప్రధాన కార్యదర్శి చకిలం రాజేశ్వరరావు, అనుములపురి రవిబాబు, ఓబీసీ సెల్ వైస్ చైర్మన్ తండు శ్రీనివాస్ యాదవ్ ,ఎస్సి సెల్ వైస్ చైర్మన్ చింతమళ్ళ రమేష్ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు అంజద్ అలి , నాయకులు పెద్దిరెడ్డి రాజా,ముదిరెడ్డి రమణారెడ్డి,షఫీ ఉల్లా, గట్టు శ్రీనివాస్, రామ్మూర్తి, తదితరులు పాల్గొన్నారు.

**పార్టిని నమ్ముకున్న వారికి న్యాయం జరుగుతుంది**

సూర్యాపేట మున్సిపాలిటీ 11వ వార్డు





కౌన్సిలర్ టికెట్ ఎల్గూరి ఇందిరకు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ సూర్యాపేట జిల్లా కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యాలయం నందు ఆదివారం నాడు రాయనిగూడెం నుంచి ఎల్గూరి ఇందిర ఆధ్వర్యంలో కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీ కార్యాలయానికి చేరుకొని ఆందోళన నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అనేక దశాబ్దాల నుంచి కాంగ్రెస్ పార్టీలో కొనసాగుతూ గ్రామంలో పార్టీ కోసం పనిచేస్తున్న నాయకులకి టికెట్లు ఇవ్వాలని ఈ సందర్భంగా వారు డిమాండ్ చేశారు. ఎఐసిసి ఇన్చార్జి సెక్రెటరీ విశ్వనాథన్ మాట్లాడుతూ ఎవరు ఆందోళన చెందవద్దని టికెట్లు విషయంలో పరిశీలన జరుగుతుందని అందరి అభిప్రాయాలు తీసుకుని టికెట్లు కేటాయిస్తామని ఎవరు కూడా ఆందోళన చెందవద్దని హామీ ఇచ్చారు.

# క్యాన్సర్ భాధితుడిని పరామర్శించి, ఆర్థికసాయం అందించిన సర్పంచ్ సుధాకర్

**నేరడిగోమ్ము (దేవరకొండ) నీలగిరి వార్త**

నేరేడుగొమ్ము మండల కేంద్రానికి చెందిన కలకొండ తండా వాస్తవ్యులు రామావత్ బోడి – శంకర్ కుమారుడు రాజేందర్ (22) పేగు క్యాన్సర్ వ్యాధితో పోరాడుతూ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న విషయం తెలుసుకొని ముక్కమల్ల వెంకటయ్య మాజీ మార్కెట్ కమిటీ చేర్మెన్ సూచన మేరకు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు లోకాసాని కృష్ణయ్య గారితో కలిసి వారి తండాలోని నివాసానికి చేరుకొని బాధిత కుటుంబానికి ఖర్చుల నిమిత్తం ఆర్థిక సాయంగా 5000 రూపాయలు అందించిన సర్పంచ్ పులికంటి సుధాకర్ అనంతరం బాధిత కుటుంబానికి పరామర్శిస్తూ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ కి ఈ విషయాన్ని చేరవేసి మరింత సహాయం అందేలా చేస్తామని చెప్పిన కాంగ్రెస్ పార్టీ నాయకులు..ఈ కార్యక్రమంలో నేరేడుగొమ్ము గ్రామ ఉపసర్పంచ్ ఎలిజర్ల శ్రీను, మాజీ ఎంపీటీసి గిరి యాదయ్య, 10వ వార్డు సభ్యులు భోడ్యా, మోహన్, నాగటి హరీష్, కేతావత్ హేమ్లా, కొత్త ప్రదీప్, వాసు మరియు తండా వాసులు పాల్గొన్నారు.



# ఈనెల 5 న, దేవరకొండలో ద్వాదశ జ్యోతిర్లింగాల అభిషేకం

**దేవరకొండ నీలగిరి వార్త**

దేవరకొండ పట్టణంలోని నందీశ్వర్ నగర్ లో గల ఈనెల 5న గురువారం శ్రీ శ్రీ శ్రీ భ్రమరాంబ సమేత మల్లికార్జున స్వామి దేవాలయంలో 24 వ, ద్వాదశ జ్యోతిర్లింగాల అభిషేక మహోత్సవం నిర్వహించినట్లు ఆలయ కమిటీ అధ్యక్షులు పానుగంటి మల్లయ్య ఆదివారం తెలిపారు. ఉదయం 4 - 30 నిమిషాలకు సుప్రభాతం 5 గంటలకు నిత్య పూజ నిర్వహించి 8 -30 నిమిషాలకు దేవరకొండ పట్టణంలోని శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయం నుండి విశిష్ట నదుల నుండి తెచ్చిన జలములు, పంచామృతము, పండ్లు రసములు, మేళ తాళములతో ఊరేగింపుగా ఆలయ కమిటీకి శివదీక్ష సేవా సమితి , గీతా సత్సంగ సమితి, శివ స్వాముల చే దేవాలయానికి తీసుకురానున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని తెలిపారు.



# దేవరకొండ ఖిల్లా ను సందర్శించిన హైదరాబాద్ పర్యటకులు

- ఆహ్వానించి అల్పాహారాన్ని అందించిన పున్న శైలజ

**దేవరకొండ నీలగిరి వార్త**



దేవరకొండ ఖిల్లా దుర్గం పర్యటకులను ఆకర్షిస్తూ ఆకర్షింప చేస్తుంది. ఇప్పటికే రాష్ట్ర నలుమూలల నుండి పర్యటకులు వాహనాలలో సందర్శిస్తున్నారు. ఆదివారం ఎస్ ఆర్ నగర్ మున్సిపల్ హైద్రాబాద్ ఇన్నర్ అడ్వెంచర్స్ ట్రెక్కింగ్ పేరు మీద ప్రతీ నెల ఒక ప్లేస్ ట్రెక్కింగ్ చేస్తారు. ఈ సందర్భంగా పర్యటకులు ఈ నెల దేవరకొండ ఖిల్లా ను ఎంచుకున్నారు. ఒక 50మంది తో సందర్శించారూ వీరిని దేవరకొండకు చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకురాలు పున్న శైలజ ఆహ్వానించి అల్పాహారం అందించి దుర్గం విశేషాలను తెలియజేసింది. వీరి వెంట గుండు వెంకటేశ్వర్లు జ్యోతి, గందే పుష్పమ్మ కృష్ణయ్య, పున్న శైలజ, నీలా ఇందిరా, కవితా వెంకటేశ్వర్లు, గుర్రం విజయలక్ష్మి,మాకం సువర్ణ, ఆలంపల్లి పద్మ ,మంగ, మాకం సునీత, చెనగాని పద్మ, వనం చంద్రకళ లు ఉన్నారు.

# హైదరాబాద్ స్కూల్ ఆఫ్ సక్సెస్ వార్షిక సాంస్కృతిక కార్నివల్ లో పాల్గొన్న కొలన్ హన్మంత్ రెడ్డి

**నీలగిరివార్త ప్రతినిధి (టి. రమేష్ ) కుత్బుల్లాపూర్:**

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం గాజులరామారం పరిధిలోని చంద్రగిరి నగర్ హైదరాబాద్ స్కూల్ ఆఫ్ సక్సెస్ ఆధ్వర్యంలో నిర్వహించిన వార్షిక సాంస్కృతిక కార్నివల్‌కు పాఠశాల చైర్మన్ నవాబ్ ఆహ్వానం మేరకు ముఖ్య అతిథిగా కొలన్ హన్మంత్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంలో ఆయన పాఠశాల యాజమాన్యాన్ని, ఉపాధ్యాయులను అభినందిస్తూ శు భాకాంక్షలు తెలిపారు. ఈ సందర్బంగా మాట్లాడుతు పాఠశాల యాజమాన్యాన్ని, ఉపాధ్యాయులను అభినందించి విద్యార్థుల సమగ్ర అభివృద్ధిలో ఇలాంటి కార్యక్రమాల ప్రాముఖ్యతను వివరించారు. విద్య, క్రీడలు, కళలలో విద్యార్థుల నైపుణ్యాలను ప్రశంసిస్తూ తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, యాజమాన్యం కలిసే సమన్వయం విద్యార్థుల భవిష్యత్తును ప్రకాశవంతం చేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు సిద్దనోల సంజీవ్ రెడ్డి, ఎండీ లాయక్, కొలన్ జీవన్ రెడ్డి, మైసిగారి శ్రీనివాస్, గఫ్ఫార్, రహీం ఖాన్,పాఠశాల యాజమాన్యం, ఉపాధ్యాయలు, విద్యార్థులు మరియు వారి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.




# బీఆర్ఎస్ పార్టీ క్రియాశీలక నేత పటేల్ ప్రవీణ్ మృత దేహంతో ర్యాలీ

- తరలివచ్చిన వేలాది మంది జనం, అభిమానులు
- -కుటుంబ సభ్యులను ఓదార్చిన మాజీ ఎమ్మెల్యే రోహిత్ రెడ్డి

**తాండూరు, పిబ్రవరి 1 నీలగిరి వార్త :**

వీరశైవ యువదళ్ నాయకుడు.. బీఆర్ఎస్ పార్టీ క్రియాశీలక నేత పటేల్ ప్రవీణ్ మృత దేహంతో తాండూరులో భారీ ర్యాలీ తీశారు. ఆదివారం సాయంత్రం తాండూరు పట్టణంలోని జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి నుండి భద్రశ్వర దేవాలయం, గాంధీ చౌక్, ఇందిరా చౌక్ మీదుగా సొంతగ్రామం హిందూర్ కు తరలి వెళ్లారు. వేలాది మంది జనం,అభిమానులు తరలివచ్చారు. మాజీ ఎమ్మెల్యే రోహిత్ రెడ్డి కుటుంబ సభ్యులను ఓదార్చారు. కుటుంబానికి అన్ని విధాలుగా అండగా ఉంటానని భరిసా ఇచ్చారు. ర్యాలీలో పాల్గొన్నారు.



# పశువుల సంత ని పరిశీలించిన సర్పంచ్ పసునూరి యుగంధర్ రెడ్డి

**నీలగిరి వార్త, కొండమల్లేపల్లి:**

కొండమల్లేపల్లి పట్టణం పశువుల సంతలో సర్పంచ్ పసునూరి యుగేందర్ రెడ్డి పర్యటించారు. పశువులకు సంతలో ఎలాంటి అంతరాయం లేకుండా కావలసిన వాటర్ సంపులు, పశువుల రాకపోకలకు ప్లాట్ ఫామ్ నిర్మించాలని కాంట్రాక్టర్స్ కి చెప్పడం జరిగింది. అలాగే సొంతకి వచ్చే రైతులకు మౌలిక ఏర్పాట్లు చేయాలని సూచించారు. ఈ పర్యటనలో ఉప సర్పంచ్ కొడిదాల పద్మా వెంకటయ్య, వార్డు మెంబర్ వస్కుల స్వప్న శ్రీను, సంత కాంట్రాక్టర్ శ్రీను, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.




# 20 వ, వార్డు కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్ అభ్యర్థి ఇంటింటా ప్రచారం

**దేవరకొండ నీలగిరి వార్త**

దేవరకొండ పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ 20వ వార్డు కౌన్సిలర్ అభ్యర్థి పున్న శైలజ వెంకటేష్ ఆదివారం వార్డులోని ఓటర్లను కలిసి ఓటును అభ్యర్థించారు. కాంగ్రెస్ పార్టీ చెయ్యి గుర్తుపై ఓటు వేసి తనను గెలిపించాలని ఓటర్లను కోరారు. ఈ కార్యక్రమంలో పున్న వెంకటేశ్వర్లు, వనం ప్రభాకర్, శిరందాసు కృష్ణయ్య , ఏలే యాదయ్య, పగిడిమర్రి సత్యమూర్తి, సిరిపోతు శ్రీరాములు, గుర్రం నిరంజన్ గంజి శ్రీనివాసులు, పులిపాటి విజయ్, వనం శ్రీనివాసులు, వనం బుచ్చయ్య, అంకం చంద్రమౌళి, వనం చంద్రశేఖర్, పాషా, చిలుకూరి కాశీనాథ్, ముసిని అంజన్, గుర్రం విజయలక్ష్మి, మాకం సువర్ణ, ఆలంపల్లి పద్మ, మాకం సునీత, మంగ, తదితరులు ఉన్నారు.



# మద్దిరాల మండల కేంద్రంలో బి ఆర్ ఎస్ పార్టీ నిరసన

**మద్దిరాల నీలగిరి వార్త ఫిబ్రవరి 2**

సూర్యాపేట జిల్లా తుంగతుర్తి నియోజకవర్గం మద్దిరాల మండల కేంద్రంలో ఆదివారం బి ఆర్ ఎస్ మండల పార్టీ అధ్యక్షులు ఎస్ ఏ రజాక్ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించడం జరిగినది ఫోన్ ట్యాపింగ్ కేసులు విచారణకు రావాలంటూ కేసిఆర్ కు ఎస్ ఐ టి నోటీసులు ఇచ్చినందుకు నిరసనగా మండల కేంద్రంలో ఈ ధర్నా కార్యక్రమం నిర్వహించారు ఈ సందర్భంగా రజాక్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం తెచ్చిన కెసిఆర్ ను తప్పుడు కేసులు పెట్టి కాంగ్రెస్ ప్రభుత్వం వేధిస్తున్నదని ఆరోపించారు ఇలా చేస్తే రాబోయే రోజుల్లో రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి తగిన గుణపాఠం చెబుతామని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో మండల ముఖ్య నాయకులు సర్పంచులు గ్రామ శాఖ అధ్యక్షులు కార్యదర్శులు మాజీ ప్రజాప్రతినిధులు యువజన నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొనడం జరిగినది.



# ఐక్యమత్యంతో కదిలి కాంగ్రెస్ విజయానికి తోడ్పడండి

**- లక్ష్యం ఒక్కటే పార్టీ గెలుపే ముఖ్యం:**

**మునగాల ప్రతినిధి నీలగిరివార్త: ఫిబ్రవరి 1**

మునగాల:కాంగ్రెస్ సమన్వయకర్తలు...మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ జెండాను ఎగురవేయడమే లక్ష్యంగా కార్యకర్తలు ఐకమత్యంతో పనిచేయాలని మున్సిపల్ ఎన్నికల సమన్వయకర్తలు చింతకుంట్ల లక్ష్మీనారాయణ రెడ్డి, ముత్తవరపు పాండురంగారావు లు పిలుపునిచ్చారు. ఆదివారం పట్టణంలోని 14వ వార్డు రామినేని శ్రీనివాసరావు నివాసంలో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు పాల్గొని మాట్లాడారు. అభ్యర్థి ఎవరన్నది ముఖ్యం కాదని, పార్టీ గెలుపు కోసమే ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. పార్టీని నమ్ముకున్న ప్రతి కార్యకర్తకు మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, ఎమ్మెల్యే పద్మావతి రెడ్డిలు అండగా ఉంటారని, భవిష్యత్తులో తప్పక న్యాయం జరుగుతుందని భరోసా ఇచ్చారు. ఈ సందర్భంగా వార్డు ప్రజల అభిప్రాయాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సమావేశంలో రామినేని శ్రీనివాసరావు,కందుల కోటేశ్వరరావు, శ్రీనివాస్ రెడ్డి, భద్రారెడ్డి,ఈదుల కృష్ణయ్య, పట్టాభి రెడ్డి ముత్తవరపు రామారావు, మేకల వెంకటేశ్వర్లు, వెంకటేశ్వర రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# తెలంగాణ బిసివై పీఏసీ సభ్యుడిగా బొడ్డు వెంకన్న యాదవ్

**నీలగిరి వార్త/ ఫిబ్రవరి 1/**

భారత చైతన్య యువజన పార్టీ (బిసివై) తెలంగాణ పొలిటికల్ ఎఫైర్స్ కమిటీ (పీఏసీ) సభ్యుడిగా నల్గొండ జిల్లాకు చెందిన ప్రముఖ నాయకులు బొడ్డు వెంకన్న యాదవ్‌ను నియమించారు. క్షేత్రస్థాయిలో ప్రజలతో ఆయనకున్న బలమైన సంబంధాలు, పార్టీ పట్ల ఆయనకున్న అంకితభావాన్ని గుర్తించిన బిసివై పార్టీ జాతీయ అధ్యక్షులు బోడె రామచంద్రయాదవ్ ఈ పదవిని కేటాయించారు. ఈ నియామకం పట్ల బొడ్డు వెంకన్న యాదవ్ సంతోషం వ్యక్తం చేశారు. పీఏసీ సభ్యుడిగా తనపై నమ్మకం ఉంచిన పార్టీ జాతీయ అధ్యక్షులు శ్రీ రామచంద్రయాదవ్ కి ఆయన కృతజ్ఞతలు తెలిపారు. తెలంగాణలో, ముఖ్యంగా ఉమ్మడి నల్గొండ జిల్లాలో పార్టీని బలోపేతం చేయడానికి, యువతను, బడుగు బలహీన వర్గాలను పార్టీ వైపు ఆకర్షించడానికి తన వంతు కృషి చేస్తానని ఆయన తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా, పార్టీని ప్రజలకు మరింత చేరువ చేస్తానని ఆయన ఉద్ఘాటించారు.



# బిజెపి అభ్యర్ధులు గడప గడప కు ప్రచారం చేయాలి

**- అభ్యర్థులను పార్టీ కండువాతో సన్మానించిన మాజీ శాసనసభ్యులు సంకినేని**

**నీలగిరి వార్త, సూర్యాపేట:-**

సూర్యాపేట పట్టణంలోని త్రిబుల్ ఆర్ ఫంక్షన్ హాల్లో మున్సిపల్ ఎన్నికల కన్వీనర్ జుట్టుకొండ సత్యనారాయణ ఆధ్వర్యంలో పట్టణ బీజేపీ సమావేశం ఘనంగా జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా మాజీ శాసనసభ్యులు సంకినేని వెంకటేశ్వరరావు , జిల్లా ఇన్చార్జి తుటిపల్లి రవి , రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వీరెల్లి చంద్రశేఖర్ , హాజరై అభ్యర్థులకు దిశా నిర్దేశం చేశారు. సూర్యాపేట మున్సిపాలిటీపై బీజేపీ జెండా ఎగురవేయడమే లక్ష్యమని అ అన్నారు. అభ్యర్థులెవరూ అలసత్వం వహించకుండా ఇంటింటి ప్రచారం నిర్వహించాలని చెప్పారు. ఈ సందర్భంగా మాజీ శాసనసభ్యులు సంకినేని వెంకటేశ్వరరావు మాట్లాడుతూ బీజేపీ రాష్ట్రవ్యాప్తంగా ప్రతి మున్సిపాలిటీలో అన్ని వార్డులో పోటీ చేస్తుందని ,ఈసారి బిజెపికి ప్రజల మద్దతు పెరిగిందని అన్నారు. ప్రజలు బిజెపికి ఓటు వేయడానికి సిద్ధంగా ఉన్నారని , నాయకులు కలిసిమెలిసి విజయం కోసం పనిచేయాలని వారు తెలిపారు. ప్రతి వార్డులో పార్టీ కార్యాలయం ప్రారంభించాలని పార్టీ జెండాలతో ఫ్లెక్సీలను కలిగిన ఆటోలను ఏర్పాటు చేసుకొని ప్రచారం చేసుకోవాలని చెప్పారు. ప్రతి వార్డులో ప్రతి ఇంటికి వెళ్లే గడపగడపకు బిజెపి అనే నినాదంతో ప్రచారం చేయాలని పిలుపునిచ్చారు .దేశంలో నరేంద్ర మోడీ ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తుందని మునిసిపాలిటీలకు నేరుగా నిదులను ఇస్తుందని, గ్రామాల్లో రోడ్లు అంగన్వాడీ కేంద్రాలకు పోషకాహారం, జాతీయ రహదారుల నిర్మాణం మోడి ప్రభుత్వం చేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షురాలు చల్లా శ్రీలత రెడ్డి, అసెంబ్లీ కన్వీనర్ కర్నాటి కిషన్ ,జిల్లా ప్రధాన కార్యదర్శి చల్లమల్ల నరసింహ, మున్సిపల్ ఎన్నికల కో కన్వీనర్ రంగరాజు రుక్మారావు, తుక్కాని మన్మధ రెడ్డి మరియు జిల్లా ముఖ్య నాయకులు పాల్గొన్నారు.



# కెసిఆర్ పై సిట్ విచారణకు నిరసనగా మండల వ్యాప్తంగా బిఆర్ఎస్ ఆందోళనలు

**- ప్రభుత్వ దిష్టిబొమ్మ దగ్ధం చేసేందుకు బిఆర్ఎస్ పార్టీ నేతల యత్నం, అరెస్టు చేసిన పోలీసులు**

**- అక్రమ అరెస్టులపై పోలీస్ స్టేషన్ ముందు బిఆర్ఎస్ నేతల ధర్నా**

**మునగాల ప్రతినిధి నీలగిరివార్త: ఫిబ్రవరి1**

మునగాల:ప్రత్యేక తెలంగాణ రాష్ట్రసాధన కోసం 14 సంవత్సరాలు శాంతియుతంగా ప్రజా ఉద్యమాన్ని నడిపి యావత్ తెలంగాణ రాష్ట్ర ప్రజల చిరకాల వాంఛ అయిన స్వరాష్ట్రాన్ని సాధించిన తెలంగాణ జాతిపిత తెలంగాణ స్వరాష్ట్ర సాధకుడు మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ పై సిట్ విచారణ పేరుతో అక్రమ కేసులు బనాయించి అవమానపరిస్తే రాష్ట్రవ్యాప్తంగా బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు నాయకులు కార్యకర్తలు కేసీఆర్ సైన్యం,అగ్నిజ్వాలలై ఎగసిపడి మరోసారి తెలంగాణ రాష్ట్రంలో ప్రజా ఉద్యమానికి సిద్ధమవుతామని బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు తొగరు రమేష్ అన్నారు, కెసిఆర్ పై సిట్ దర్యాప్తును నిరసిస్తూ బిఆర్ఎస్ రాష్ట్ర కమిటీఆదివారం రాష్ట్రవ్యాప్త ఆందోళనకు పిలుపునివ్వగా మండల వ్యాప్తంగా గ్రామాలలో పార్టీ శ్రేణులు నల్లబ్యాడ్జీలు ధరించి రాష్ట్ర ప్రభుత్వ దిష్టిబొమ్మ దహనం కార్యక్రమాలు నిర్వహించారు,మండల కేంద్రంలో బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు రాష్ట్ర ప్రభుత్వ దిష్టిబొమ్మ దహనం చేస్తుండగా అడ్డుకున్న పోలీసులు, పార్టీ ముఖ్య నాయకులను అరెస్టు చేసి పోలీస్ స్టేషన్ కు తరలించారు, దీంతో పార్టీ కార్యకర్తలు నిరసనకు దిగి పోలీస్ స్టేషన్ ఎదుట బైఠాయించి ధర్నాకు దిగారు, ఈ సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు తొగరు రమేష్ మాట్లాడుతూ ఫోన్ ట్రాపింగ్ కేసు పేరుతో మున్సిపల్ ఎన్నికల ముందు సిట్ విచారణకు హాజరు కావాలని కెసిఆర్ పై రేవంత్ రెడ్డి ప్రభుత్వం కుట్ర పూరితమైనటువంటి కేసులు నమోదు చేస్తూ దర్యాప్తు పేరుతో కెసిఆర్ ప్రతిష్టని తగ్గించేందుకు ప్రయత్నిస్తుందన్నారు, ప్రత్యేక తెలంగాణ రాష్ట్రాన్ని సాధించి పది సంవత్సరాల కాలంలో రాష్ట్రాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి దిశలో నడిపించిన తెలంగాణ జాతిపిత కెసిఆర్ పట్ల రేవంత్ రెడ్డి ప్రభుత్వం అనుసరిస్తున్న కుట్రపూరితమైన దుశ్చర్యలు తక్షణమే వెనక్కు తీసుకోవాలని లేని ఎడల రాష్ట్ర ప్రజలే రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి తగిన బుద్ధి చెబుతారన్నారు. ఈకార్యక్రమంలో బిఆర్ ఎస్ పార్టీ సీనియర్ నాయకులు సుంకరి అజయ్ కుమార్,మాజీ పిఎసిఎస్ చైర్మన్లు కందిబండ సత్యనారాయణ,తొగరు సీతా రాములు,రాంరెడ్డి, సర్పంచులు సురేందర్ రెడ్డి, మొగిలిచర్ల సత్యనారాయణ, బుసి వెంకటేశ్వర్లు, ఉడుం కృష్ణ,ఎల్పి రామయ్య, పొనుగోటి రంగా, దొంగరి శ్రీను, జితేందర్ రెడ్డి, బిఆర్ఎస్ మహిళా విభాగం నేత రాణితదితరులు పాల్గొన్నారు.




# ఉపాధ్యాయ సమస్యలపై ఐక్యపోరాటం

**- 5న ఢిల్లీలో ధర్నా కు ఉపాధ్యాయులు అధిక సంఖ్యలో తరలిరావాలి....**

**- ఎస్టీయూ రాష్ట్ర అధ్యక్షులు సదానంద గౌడ్....**

**మునగాల ప్రతినిధి నీలగిరివార్త: ఫిబ్రవరి 1**

మునగాల:ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి అన్ని సంఘాలు ఏకమై ఉమ్మడి కార్యాచరణతో పోరాడాలని స్టేట్ టీచర్స్ యూనియన్ (ఎస్టీయూ) రాష్ట్ర అధ్యక్షులు సదానంద గౌడ్ పిలుపునిచ్చారు. ఆదివారం కోదాడలోని జెడ్పీహెచ్ఎస్ పాఠశాలలో జరిగిన సూర్యాపేట జిల్లా ప్రథమ కార్యవర్గ సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సర్వీస్ రూల్స్ విషయంలో ప్రభుత్వం స్పష్టమైన విధానాన్ని ప్రకటించాలని, 398 టీచర్ల అప్రెంటిస్ పీరియడ్ ఇంక్రిమెంట్లను పదవీ విరమణ సమయానికైనా మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. వెంటనే పీఆర్సీ , హెల్త్ కార్డులు, డీఏ బకాయిలను విడుదల చేయాలని కోరారు. ఇన్ సర్వీస్ ఉపాధ్యాయులకు టెట్ నుంచి మినహాయింపు ఇవ్వాలనే డిమాండ్‌తో ఫిబ్రవరి 5న దేశ రాజధాని ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద నిర్వహించే ధర్నాకు ఉపాధ్యాయులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ సమావేశంలో జిల్లా అధ్యక్షులు బంధం వెంకటేశ్వర్లు, ప్రధాన కార్యదర్శి పలూరి అంజయ్య, రాష్ట్ర ఉపాధ్యక్షులు కె.వి. సత్యనారాయణ, మాజీ ఉపాధ్యక్షులు బొమ్మగాని నాగభూషణం, జిల్లా ఉపాధ్యక్షులు నందిపాటి సైదులు, మరియు వివిధ మండలాల అధ్యక్ష కార్యదర్శులు నరసింహారావు, భిక్షం, పాడె సురేష్, ఖాసిం, శ్రీనివాస్, సత్యప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



# ఫిబ్రవరి 12న దేశవ్యాప్తంగా జరుగు సార్వత్రిక సమ్మెను కార్మికులు జయప్రదం చేయండి

**- సి.ఐ.టి.యు. జిల్లాకమిటీసభ్యులు బచ్చలకూరి స్వరాజ్యం**

**మునగాల ప్రతినిధి నీలగిరివార్త: ఫిబ్రవరి 1**

మునగాల:లేబర్ కోడ్స్ అమలుకు వ్యతిరేకంగా కార్మికుల హక్కుల సాధన కోసం కార్మిక వర్గం సిద్ధం కావాలని సిఐటియు జిల్లాకమిటీ సభ్యులు బచ్చలకూర స్వరాజ్యం కార్మికులకు పిలుపునిచ్చారు. ఆదివారం భవన నిర్మాణ కార్మిక సంఘం (బి సి డబ్ల్యూ ) సిఐటియు అనుబంధ సంఘం మండలకమిటీసమావేశం షేక్ దస్తగిరి అధ్యక్షతన జరిగినది ఈ సమావేశంలో సిఐటియు సీఐటీయూ జిల్లా కమిటీసభ్యులు బచ్చలకూర స్వరాజ్యం మాట్లాడుతూ, కార్మికులు పోరాడి సాధించుకున్న 29 కార్మిక చట్టాలను కేంద్ర ప్రభుత్వం రద్దు చేసి 4 లేబర్ కోడ్స్ ను తెచ్చింది ఈ లేబర్ కోడ్స్ పూర్తిస్థాయిలో అమలు అయితే కార్మికులు తమ హక్కులను కోల్పోతారని అన్నారు. భవన నిర్మాణ రంగంలో పనిచేస్తున్న కార్మికులకు వెల్ఫేర్ బోర్డు నిధులను కార్మికుల సంక్షేమం కొరకు ఖర్చు చేయాలని పెండింగ్ క్లైముల కు నిధులు విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈనెల ఫిబ్రవరి 12న దేశవ్యాప్తంగా జరుగు సార్వత్రిక సమ్మెలో కార్మికులంతా పాల్గొని సమ్మెను జయప్రదం చేయాలని కోరినారు. ఈకార్యక్రమంలో (బీసీ డబ్ల్యూ ) భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా కమిటీ సభ్యులు కోల ఆంజనేయులు, మండల అధ్యక్షులు షేక్ దస్తగిరి, కార్యదర్శి అల్లి నాగరాజు, సీనియర్ నాయకులు షేక్ పాషా మేస్త్రి, షేక్ సైదా, మండలకమిటీసభ్యులు గుడిపాటి పెద్ద కనకయ్య, ఎస్ వీరబాబు, నరసయ్య ఉపేందర్,కాజా మీరా, పగిళ్ల సైదులు, పనసచిన్న శ్రీను తదితరులు పాల్గొన్నారు.



# చంద్రబాబుపై అనుచిత వ్యాఖ్యలు తగవు టీడీపీ నాయకుల ధ్వజం

**- అంబటి రాంబాబు బహిరంగ క్షమాపణ చెప్పాలి.......**

**మునగాల ప్రతినిధి నీలగిరివార్త: ఫిబ్రవరి 1**



మునగాల:ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి, టీడీపీ అధినేత నారా చంద్రబాబు నాయుడుపై అంబటి రాంబాబు చేసిన అనుచిత వ్యాఖ్యలను కోదాడ నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ నాయకులు తీవ్రంగా ఖండించారు. ఆదివారం కోదాడలో ఏర్పాటు చేసిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో వారు మాట్లాడుతూ అనుభవం లేని వ్యక్తులు స్థాయి మరచి మాట్లాడటం సంస్కారం కాదన్నారు. ముఖ్యమంత్రి స్థాయిలో ఉన్న వ్యక్తిపై అసభ్య పదజాలంతో దూషించడం ప్రజాస్వామ్యానికి విరుద్ధమన్నారు. ప్రజాక్షేత్రంలో పట్టు కోల్పోయిన వారే ఇలాంటి విమర్శలకు దిగుతున్నారని మండిపడ్డారు. ఇప్పటికైనా వ్యాఖ్యలను వెనక్కి తీసుకోకపోతే తగిన గుణపాఠం చెబుతామని హెచ్చరించారు. ఈ సమావేశంలో నాయకులు ఓరుగంటి ప్రభాకర్, ముత్తినేని సైదేశ్వరరావు, భయ్యా నారాయణ, కొల్లు నరసయ్య, సాతులూరి గురవయ్య, జనపనేని కృష్ణ,కోల్లు వెంకటేశ్వరరావు, గుండు నాగేశ్వరరావు, వనపర్తి నాగేశ్వరరావు, మైకు నాగులు, చల్లా గురవయ్య, డాక్టర్ శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# పరకాల పట్టణంలోని దళిత వాడలను మోడల్ కాలనీలుగా అభివృద్ధి చేస్తాం

- దళితుల సంక్షేమానికి కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం కట్టుబడి ఉంది.
- పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి.

వరంగల్ బ్యూరో నిలగిరి వార్త

పరకాల పట్టణంలోని ఆర్ఆర్ గార్డెన్ నందు నిర్వహించిన మాదిగ కుల ఆత్మీయ సమ్మేళన కార్యక్రమంలో పాల్గొన్న పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి ఆదివారం పరకాల పట్టణ కేంద్రంలోని ఆర్ ఆర్ గార్డెన్ నందు నిర్వహించిన మాదిగ కుల ఆత్మయ సమ్మేళానా కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి హాజరైనారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ దళితులు ఎప్పుడూ కాంగ్రెస్ వైపే ఉన్నారని, సంక్షేమానికి కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తుందని అన్నారు.గడిచిన శాసన సభ,పార్లమెంట్ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ గెలుపునకు కృషి చేశారు.తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావానికి తల్లి సోనియా గాంధీ చేసిన కృషి మరువలేనిదని,దళితుల అభ్యున్నతి, సంక్షేమమే కాంగ్రెస్ పార్టీ ప్రధాన లక్ష్యమని స్పష్టం చేశారు.మున్సిపల్ ఎన్నికల్లో 22 వార్డులను కాంగ్రెస్ పార్టీ కైవసం చేసుకుని పరకాల గడ్డపై కాంగ్రెస్ జెండా ఎగురవేద్దామని కార్యకర్తలకు పిలుపు నిచ్చారు.అన్ని మౌలిక వసతులతో మోడల్



కాలనీలుగా అభివృద్ధి చేస్తామని,తాగునీరు, రహదారులు, డ్రైనేజీ, విద్యుత్ వంటి సౌకర్యాలు పకడ్బందీగా కల్పిస్తామని తెలిపారు.దళితులను నిలువెత్తున మోసం చేసింది బిఆర్ఎస్ పార్టీ అని, దళిత ముఖ్యమంత్రి చేస్తానని, తెలంగాణ కాపలా కుక్కగా ఉంటానని చెప్పిన కేసీఆర్ ముఖ్యమంత్రి అయ్యి దళితులను మోసం చేశాడన్నారు.కాంగ్రెస్ పాలనలోనే నిజమైన న్యాయం జరుగుతుందని అన్నారు.

# కెసిఆర్ పై కాంగ్రెస్ ప్రభుత్వం కక్షపూరితంగా వ్యవహరిస్తుంది

- 40 డివిజన్ కార్పొరేటర్ మరుపల్ల రవి.

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త

తెలంగాణ రాష్ట్రాన్ని సాధించి పెట్టిన తెలంగాణ తొలి ముఖ్యమంత్రి బి ఆర్ఎస్ పార్టీ జాతీయ అధ్యక్షులు శ్రీ కల్వకుంట్ల చంద్రశేఖర రావు పై నేటి కాంగ్రెస్ ప్రభుషత్వం కక్ష పూరితంగా చట్ట విరుద్ధం రాజ్యాంగ వ్యతిరేకంగా వ్యవహరిస్తున్నందులకు కాంగ్రెస్ పాలనను తరిమి కొట్టడానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారని 40 డివిజన్ కార్పొరేటర్ మరుపల్ల రవి అన్నారు ఆదివారం రోజున ఉర్సు ప్రతాప్ నగర్ లో సిట్ అధికారులు కెసిఆర్ గారికి నోటీసు ఇచ్చినందుల కు జరిగిన కార్యకర్తల సమావేశంలో ముఖ్య అతిథిగా 40వ డివిజన్ కార్పొరేటర్ మరుపల్ల రవి హాజరై మాట్లాడినారు కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ ఎన్నికలలో లబ్ధి పొందాలని ప్రజలకు లేనిపోని ఆశ లు చూపి 6 గ్యారంటీలు 420 హామీలు ప్రకటించి ఏ ఒక్కటి పూర్తిగా నెరవేర్చకుండా ప్రస్తుతం జరుగుతున్న మున్సిపాలిటీ కార్పొరేషన్ల లో అధికారం చేపట్టడానికి ప్రజల దృష్టి మరల్చడాని కి కేసీఆర్ కేటీఆర్ హరీష్ రావుల తో పాటు ఇతర బి ఆర్ఎస్ పార్టీకి సంబంధించిన నాయకులకు నోటీసులు ఇచ్చి మానసికంగా దెబ్బతీయడానికి లేనిపోని నిందారోపణలు చేస్తే బి ఆర్ఎస్ పార్టీ ఇక ముందు ఊరుకోదని గతంలో ఆంధ్ర పాలకులను ఏ విధంగా ప్రజలు తరిమి కొట్టినారో అదేవిధంగా కాంగ్రెస్ పార్టీ హఠావో బి ఆర్ఎస్ పార్టీ బచావో అనడానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారని ఎన్ని కుయుక్తులు పన్నిన తెలంగాణలో ఎక్కువ స్థానాలు మున్సిపాలిటీలు కార్పొరేషన్లు గెలుస్తాయని ఆయన అన్నారు కాంగ్రెస్ ప్రభుత్వం చిల్లరగా వ్యవహరిస్తే ఉద్యమాలు చేయక తప్పదన్నారు 39 వ డివిజన్ కార్పొరేటర్ సిద్ధం రాజు మాట్లాడుతూ తొమ్మిదిన్నర సంవత్సరంలో కేసీఆర్ గారి పాలన బాగుందని కేంద్ర ప్రభుత్వం కితాబు ఇచ్చిన కాంగ్రెస్ పార్టీ నాయకుల్లో అవగాహన లేకుండా కేసీఆర్ పై బురద చల్లడానికి ప్రయత్నిస్తు న్నారన్నారు కేసీఆర్ తో పాటు ఇతర నాయకులకు ఏమి జరిగినా వరంగల్ తూర్పులో భూ ప్రకంపనలు కల్పిస్తామన్నారు కేసీఆర్ గారికి ఉన్న ఆదరణ చూసి కాంగ్రెస్ పార్టీ ఓర్చుకోలేకపోతుందన్నారు ఇట్టి సమాజంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు వనం కుమార్ శ్రీరాముల వీరన్న మరుపల్ల గౌతం తొగరు విజయ్ పోలేపాక రాజన్ బాబు శెట్టి రాజు కుండె రాజు చింతపట్ల ప్రశాంత్ అన్న శ్రీనివాస్ కోరే సాంబమూర్తి అన్న కుమారస్వామి నామాల రాజులు ఉన్నారు.



# మున్సిపల్ ఎన్నికలవేళ రేవంత్ ప్రభుత్వం కుతంత్రం

- కెసిఆర్ అంటే వ్యక్తి కాదు మహోన్నత శక్తి.
- రోడ్డుపై బైఠాయించి బిఆర్ఎస్ శ్రేణుల నిరసన.

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త

వర్ధన్నపేట నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే ఆరూరి రమేష్ అన్న ఆదేశాల మేరకు ఆదివారం 14వ డివిజన్ లో నిరసన కార్యక్రమం చేపట్టడం జరిగినది. మున్సిపల్ ఎన్నికల సిట్ నోటీసుల పేరుతో రేవంత్ రెడ్డి ప్రభుత్వం కుతంత్రం చేస్తుందని బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు ఎల్లావుల కుమార్ యాదవ్ అన్నారు. బీఆర్ఎస్ పార్టీ వ్యవస్థాపక అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ కు సీట్ నోటీసులు ఇవ్వడని నిరసిస్తూ ఆదివారం గ్రేటర్ వరంగల్ 14వ డివిజన్ బాలాజీ నగర్ జంక్షన్ లో పార్టీ సీనియర్ నాయకుడు కేతిరి రాజశేఖర్ ఆధ్వర్యంలో బీఆర్ఎస్ శ్రేణులు, నల్ల బ్యాడ్జీలు ధరించి రోడ్డుపై బైఠాయించి నిరసన వ్యక్తం చేశారు. ఈసందర్భంగా కుమార్ యాదవ్ మాట్లాడుతూ కేసీఆర్ అంటే వ్యక్తి కాదని మహోన్నత శక్తి అని అన్నారు. తెలంగాణ ఉన్నంతవరకు కెసిఆర్ సజీవం అన్నారు. కెసిఆర్ పాలనలో తెలంగాణలో అద్భుత ప్రగతి సాధించారని సంక్షేమ పథకాలతో దేశాన్ని అబ్బురపరిచిన గొప్ప పాలకుడు కేసీఆర్ అని అన్నారు. మున్సిపల్ ఎన్నికల్లో గెలువలేమనే రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఫోన్ టాపింగ్ విచారణ పేరుతో పొలిటికల్ శాడిజానికి పాల్పడుతుందన్నారు. కెసిఆర్ లాంటి నిప్పుతో కాంగ్రెస్ ప్రభుత్వం చెలగాటమాడుతుందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం చెప్పుకునేందుకు చేసిన అభివృద్ధి లేదు కాబట్టే డైవర్షన్ పాలిటిక్స్ చేస్తుందన్నారు. ఫోన్ టాపింగ్ పేరుతో ప్రజలను కన్ఫ్యూజ్ చేసేందుకు గుంపు మేస్త్రి గూడుపుఠాణి చేస్తున్నారని అన్నారు.



పిచ్చోడి చేతిలో విచారణ సంస్థలు కీలు బొమ్మలుగా మారాయని మండి పడ్డారు. ఈ కార్యక్రమంలో ,ముడుసు నర్సింహ, పత్రి రాజపోశాలు, గండ్రాతి భాస్కర్ ,పత్రి సుభాస్, భూక్య శంకర్ పసులాది మల్లయ్య, పస్తం యాదగిరి, కొత్తపెల్లి యాదగిరి, జంగం రాజు, ఎండి సలీం ,ఎస్ డి ఆఫ్జల్ ఆడెపు అశోక్, పున్నం ప్రభాకర్, కొత్తపెల్లి అనిల్, సునీల్ పస్తం రాజేష్, హస్తం నర్సింగం గోపాల్, ముఖేష్ స్వామి అశోక చారి, ఎండి జావీద్, గంధం కిషోర్, వీరాచారి ,రమేష్ రెడ్డి, శ్రీనివాస్ సౌరం అజయ్ ,కేతిరి సమ్మక్క ,గుములాపురం హైమావతి, రంగ రాజు విజయ, నాగన బోయిన మాధవి, వనజ, అన్నపూర్ణ ,ఎండి బి పాషా, అబీబా, రాజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# సమ్మక్క సారలమ్మ తల్లుల ఆశీస్సులతో మేడారం మహా జాతర విజయవంతం మంత్రి సీతక్క

- భక్తుల సహకారంతో ఘనంగా జాతర మంత్రి సీతక్క.
- ఫలించిన ముందస్తు ప్రణాళికలు, నూతన అభివృద్ధి పనులు మంత్రి సీతక్క.

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త

మేడారం సమ్మక్క సారలమ్మ మహాజాతర ఈ ఏడాది అత్యంత ఘనంగా, చరిత్రలో నిలిచిపోయే విధంగా విజయవంతంగా ముగిసిందని రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి డా.దనసరి అనసూయ సీతక్క తెలిపారు. కోట్లాది మంది భక్తులు ఎలాంటి అసౌకర్యాలు ఎదుర్కోకుండా తల్లులను ప్రశాంతంగా దర్శించుకోవడం ప్రభుత్వ యంత్రాంగం సాధించిన ముఖ్యమైన విజయంగా మంత్రి పేర్కొన్నారు. తల్లుల వన ప్రవేశం అనంతరం మేడారంలోని మీడియా సెంటర్లో మంత్రి సీతక్క మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ జాతర నిర్వహణకు ముందే రూపొందిం చిన సమగ్ర ప్రణాళికలు, స్పష్టమైన వ్యూహాలు, శాఖల మధ్య సమన్వయంతో చేపట్టిన ఏర్పాట్లు పూర్తిస్థాయిలో ఫలించాయని తెలిపారు. రవాణా సౌకర్యాలు, వైద్య సేవలు, త్రాగునీటి సరఫరా, పారిశుధ్య ఏర్పాట్లు, విద్యుత్, అగ్నిమాపక, పోలీస్ భద్రత వంటి అన్ని విభాగాలు సమన్వయంతో పనిచేయడం వల్ల జాతర ఎక్కడా అంతరాయం లేకుండా సాగిందని చెప్పారు.ఈ ఏడాది జాతరకు ప్రత్యేక ఆకర్షణగా నూతనంగా చేపట్టిన అభివృద్ధి పనులు నిలిచాయని మంత్రి సీతక్క పేర్కొన్నారు. అమ్మవార్ల గద్దెల ప్రాంగణాలను మరింత సౌకర్యవంతంగా, శోభాయమానంగా తీర్చిదిద్దడం వల్ల భక్తులకు మెరుగైన అనుభూతి లభించిందని తెలిపారు. గద్దెల పరిసరాల్లో విస్తరణ, పాదచారులకు సౌకర్యవంతమైన మార్గాలు, శాశ్వత మౌలిక వసతులు జాతర ప్రతిష్టను మరింత పెంచాయని అన్నారు.ఈ అభివృద్ధి పనుల కారణంగా మేడారం మహాజాతరకు మరింత శోభ చేకూరిందని, సంప్రదాయం ఆధునిక సదుపాయాలు సమన్వయమై భక్తుల మనసును ఆకట్టుకున్నాయని మంత్రి తెలిపారు. భవిష్యత్తు తరాలకు ఉపయోగపడేలా చేపట్టిన ఈ పనులు మేడారం చారిత్రక ప్రాధాన్యతను మరింత బలపరుస్తాయని పేర్కొన్నారు.ఈ మహాజాతరను విజయవంతం చేయడంలో అహర్నిశలు కృషి చేసిన జిల్లా యంత్రాంగం, పోలీస్ శాఖ, అన్ని ప్రభుత్వ శాఖల అధికారులు, ఉద్యోగులు, మీడియా ప్రతినిధులు, స్వచ్ఛంద సంస్థలు, స్థానిక ప్రజాప్రతినిధులు, గ్రామస్తులు, స్వచ్ఛంద సేవకులు, సహకరించిన ప్రతి ఒక్కరికీ మంత్రి సీతక్క హృదయపూర్వక కృతజ్ఞతలు, ధన్యవాదాలు తెలిపారు.గుడి అభివృద్ధి పనులు ప్రారంభమైన నాటి నుండి కొన్ని శక్తులు పనికట్టుకుని దుష్ప్రచారం చేశాయని, జాతర సందర్భంగా కూడా సోషల్ మీడియా వేదికగా గందరగోళం సృష్టించే ప్రయత్నం చేశాయని, వారి ప్రచారాన్ని తిప్పి కొట్టి తల్లుల సేవలో భక్తులు తరించారని పేర్కొన్నారు.సీఎం రేవంత్ రెడ్డి సహకారంతో యుద్ధ ప్రాతిపదికన వంద రోజుల్లోనే మేడారం అభివృద్ధి పనులను పూర్తి చేశామన్నారు. మేడారం చరిత్రలో సీఎం రేవంత్ రెడ్డి పేరు చిరస్థాయిలో నిలిచిపోతుందన్నారు. మేడారం అభివృద్ధిలో కీలక భూమిక పోషించిన మంత్రివర్గ సహచరులకు పేరుపేరునా కృతజ్ఞతలు తెలిపారు.భక్తుల సహనం, సహకారం వల్లే మేడారం జాతర ఇంత ఘనంగా విజయవంత మైందని పేర్కొంటూ, సమ్మక్క సారలమ్మ ఆశీస్సులతో రాష్ట్ర ప్రజలందరికీ శాంతి, సుఖ సంతోషాలు, సమృద్ధి కలగాలని మంత్రి సీతక్క ఆకాంక్షించారు.



# కేసీఆర్ జోలికొస్తే ఊరుకునేది లేదు - మాజీ ఎమ్మెల్యే కందాళ ఉపేందర్ రెడ్డి

నీలగిరి వార్త నెలకొండపల్లి మండలం

ఖమ్మం జిల్లా నెలకొండపల్లి మండలం లో బీఆర్ఎస్ అధినేత, మాజీ ముఖ్యమంత్రి శ్రీ కేసీఆర్ కి సిట్ (ా×ు) నోటీసులు జారీ చేసి, విచారణకు పిలవడాన్ని నిరసిస్తూ మండల కేంద్రంలో పాలేరు మాజీ ఎమ్మెల్యే శ్రీ కందాళ ఉపేందర్ రెడ్డి ఆధ్వర్యంలో నేడు భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు.ఈ సందర్భంగా కందాళ ఉపేందర్ రెడ్డి మాట్లాడుతూ.. ప్రజల గుండెల్లో గూడుకట్టుకున్న కేసీఆర్ ని రాజకీయంగా ఎదుర్కోలేకనే, ప్రస్తుత ప్రభుత్వం ఇలాంటి కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతోందని మండిపడ్డారు. కేసీఆర్ గారు ఒంటరి కాదు, ఆయన వెనుక లక్షలాది మంది సైన్యం ఉందని, అందులో పాలేరు నియోజకవర్గం ముందుంటుందని హెచ్చరించారు.కేవలం రాజకీయ లబ్ధి కోసమే విచారణల పేరుతో వేధించడం సరికాదని, తక్షణమే ఈ కుట్రలను ఆపాలని డిమాండ్ చేశారు.



# నేలకొండపల్లి పట్టణ పద్మశాలి కమిటీ ఎన్నిక

నీలగిరి వార్త నెలకొండపల్లి మండలం

ఖమ్మం జిల్లా నేలకొండపల్లి మండల పద్మశాలి మండల అధ్యక్షుడు ఎలిగేటి గిరి, కార్యదర్శి సామల కోటేశ్వరరావు ఆధ్వర్యంలో నేలకొండపల్లి టౌన్ కమిటీ ఎన్నుకోవడం జరిగింది. టౌన్ కమిటీ అధ్యక్షుడు సామల బ్రహ్మం, ఉపాధ్యక్షుడు గజేంద్ర రామారావు, కార్యదర్శి ఎలిగేటి వెంకటేష్, కోశాధికారి కుసుమ ఉపేందర్,సలహాదారులుగా యరగుంట్ల రమేష్, యచ్చ సైదేశ్వరావు (=వ్రీ), ఏనుగుల నాగేశ్వరరావులను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది.నూతనంగా ఎన్నికైన కమిటీకి ముఖ్య అతిథిలు పాలేరు నియోజకవర్గం కార్యదర్శి తుమ్మా ఉపేందరావు, నియోజక వర్గం ఉపాధ్యక్షుడు మోర మల్లయ్య శుభాకాంక్షలు తెలియచేశారు. ఈ కార్యక్రమంలో నేలకొండపల్లి పద్మశాలి కుల పెద్దలు దేవరశెట్టి రాము, కుసుమ జనార్ధన్, ఎలిగేటి వెంకటేశ్వర్లు, రచ్చ సహదేవ్, కట్టకం శ్రీను, రచ్చ సైదులు, ఎర్రగుంట్ల సత్యనారాయణ,మోర సురేందర్ తదితరులు పాల్గొన్నారు.



# తెలంగాణ ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలి

- హామీల సాధన కోసం క్షేత్ర స్థాయిలో పోరాటాలకు సిద్ధం.
నేలకొండపల్లి కి 12 న రానున్న కోదండరామ్

నీలగిరి వార్త నేలకొండపల్లి మండలం...

ఖమ్మం జిల్లా నెలకొండపల్లి మండలం తెలంగాణ ఉద్యమకారులకు ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయాలని తెలంగాణ జన సమితి జిల్లా ఇంచార్జ్ గోపగాని శంకర్రావు డిమాండ్ చేశారు. మండల కేంద్రంలో ఆదివారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. కాంగ్రెస్ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేయించేందుకు అవసరమైతే క్షేత్ర స్థాయిలో పోరాబాలు నిర్వహించాలని సూచించారు. తెలంగాణ ఉద్యమకారులకు ఇచ్చిన హామీల అమలు కోసం కార్యవరణ ను రూపొందించినట్టు తెలిపారు.అందులో భాగంగానే ఈ నెల 12 నెలకొండపల్లి లో పార్టీ పాలేరు నియోజకవర్గం లో సమావేశంను నిర్వహించనున్నట్లు తెలిపారు. సమావేసం ఆ పార్టీ వ్యవస్తాతపాక అధ్యక్షుడు కోడండరామ్ హజరు కానున్నారు..ఈ సమావేశంలో భవిష్యత్ పోరాటాల పై రూపకల్పన చేయనున్నట్లు తెలిపారు. కావునా సమావేశం ను విజయవంతం చేయాలని కోరారు ఈ విలేకర్ల సమావేశంలో జిల్లా నాయకులు మాదాసు శ్రీనివాసరావు, బి.రాజేందర్, బెల్లంకొండ నాగేశ్వరరావు, మందడి వెంకటేశ్వరరావు తీగ రాములు తదితరులు పాల్గొన్నారు.



# అంగరంగ వైభవంగా నవ చండీయాగం

నీలగిరి వార్త నేలకొండపల్లి మండలం

ఖమ్మం జిల్లా నెలకొండపల్లి మండలం లోని కొత్తకొత్తూరు శ్రీ ప్రసన్నాంజనేయస్వామి దేవాలయం లో ఆదివారం నవ చండీయాగం అంగరంగ వైభవంగా జరిగింది.తెల్లవారు జాము నుంచే దేవాలయంలో భక్తులు ప్రత్యేక పూజలు చేశారు. ప్రజలతో పాటు జీవరాశులు అన్ని సుఖ సంతోషాలతో ఉండాలని ప్రత్యేక పూజలు చేశారు. మహాలక్ష్మి, మహాకాళీ, మహా సరస్వతీ స్వరూపిణీ, చండీ పరాశక్తి ల నవ చండీయాగం వేద పండితులు ఆధ్వర్యంలో అత్యంత వైభవంగా నిర్వహించారు. లోక కళ్యాణార్ధం, దేశ, రాష్ట్ర ప్రజల శ్రేయస్సు కోసం ఆలయ ప్రధాన. అర్చకులు పంతంగి పవన్ కుమార్ శర్మ తో పాటు పలువురు పండితులు అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు.



Printed, Published and Owned by GUNTOJ VISHNU MURTHY, Printed at V.M. PRINTERS Plot No. 08, Shiva Shankar Colony, Kuntloor, (V) Abdulpurmet (M), Ranga Reddy District, Telangana. Published at V.M. PUBLICATIONS Plot No. 08, Shiva Shankar Colony, Kuntloor, (V) Abdulpurmet (M), Ranga Reddy District, Telangana State. Pin:501505, Editor, GUNTOJ VISHNU MURTHY, RNI NO: APTEL/31957/2009:Cell No: 9676549223.

# బిఆర్ఎస్, బిజెపి పార్టీలకు ఎదురుదెబ్బ

- పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి సమక్షంలో
- కాంగ్రెస్‌లో చేరిన నాయకులు.

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త**

ఆదివారం పరకాల మున్సిపాలిటీ పరిధిలోని 22వ వార్డుకు చెందిన బిఆర్ఎస్ బిజెపి నాయకులు పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలోకి చేరారు.అనంతరం వారికి కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి సాధారణంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ సంక్షేమ పథకాలకు అకర్షితులై స్వచ్ఛందంగా పార్టీలోకి చేరుతున్నారని అన్నారు.పరకాల మున్సిపాలిటీ ఎన్నికల్లో పాత కొత్త తేడా లేకుండా సమన్వయంతో కలిసికట్టుగా పనిచేస్తూ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల గెలుపునకు కృషి చేస్తూ,పరకాల గడ్డపై కాంగ్రెస్ జెండా ఎగురవేద్దామని పిలుపునిచ్చారు. కాంగ్రెస్ ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలి అన్నారు. కాంగ్రెస్ పార్టీలో చేరిన వారిలో బిఆర్ఎస్ 22 వ వార్డు ఉపాధ్యక్షులు సాదు సురేష్, సాధు శంకర్, మడికొండ వంశీ, సోషల్ మీడియా కోఆర్డినేటర్ అనిల్, ఎండి హైమద్, రాజ్ కుమార్,రమేష్ బిజెపి మైనారిటీ నాయకులు ఎండి సిరాజ్ , రావుల చిన్ని, బోయిన తిరుపతి తదితరులు కాంగ్రెస్ పార్టీలో చేరారు.



# కార్పొరేట్ శక్తులకు వరాలు- పేదలపై భారాలు

- రైతుల వ్యవసాయాన్ని దివాలా తీయించే కేంద్ర బడ్జెట్.
- ఏఐకేఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పెద్దారపు రమేష్.

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త**



కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి శ్రీమతి నిర్మల సీతారామన్ ప్రవేశపెట్టిన కేంద్ర బడ్జెట్ కార్పొరేట్ శక్తులకు వరాలు కురిపించి పేద మధ్యతరగతి ప్రజల పై భారాలు వేసే విధంగా ఉందని నిత్యవసర వస్తువుల నియంత్రణకు కనీస చర్యలు లేవని ఏఐకేఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పెద్దారపు రమేష్ ఆందోళన వ్యక్తం చేశారు. కేంద్ర ప్రభుత్వం ఎంతో ప్రచార ఆర్భాటం తో ఈరోజు ప్రవేశపెట్టిన 51 లక్షల 50 వేల కోట్ల బడ్జెట్ పేరుకే గొప్పగా ఉన్నది తప్ప ఆచరణలో దేశాన్ని వ్యవసాయ రంగాన్ని ప్రజలను ఆదుకునే విధంగా లేదని గతంతో పోల్చుకుంటే గ్రామీణ ఉపాధికి వ్యవసాయ రంగానికి కోతలు విధించారని ధరల స్థిరీకరణ లేదని వికసిత్ భారత్ అంటూనే కార్మిక రైతు కూలీల వ్యతిరేక విధానాలను తీసుకువస్తూ ప్రజల నడ్డి విరిచే విధంగా బడ్జెట్లో కేటాయింపులు చేశారని పెట్టుబడిదారులకు ధనిక వర్గాలకు అనేక రాయితీలు కల్పించారని బడ్జెట్లో సమతుల్యత లోపించిందని అన్నారు. ఇప్పటికైనా కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం చెప్పే స్వదేశీ నినాదాన్ని వికసిత్ భారత్ నినాదాన్ని ప్రతిబింబించే విధంగా బడ్జెట్ రూపకల్పన చేయాలని రైతు కార్మిక కూలీల వ్యతిరేక విధానాలను మానుకొని ఉత్పత్తి రంగాన్ని ఉపాధిని పెంపొందించే విధంగా బడ్జెట్ రూపకల్పన చేయాలని డిమాండ్ చేశారు.

# పెద్ద కంజర్లలో గుండ్ల మల్లన్న స్వామి జాతర మహోత్సవం

**పాటన్ చెరు/ నీలగిరి వార్త**

సంగారెడ్డి జిల్లా పటాన్చెరు మండలం ఇంద్రేశం మున్సిపాలిటీ పరిధిలోని పెద్ద కంజర్ల గ్రామంలో గుండ్ల మల్లన్న స్వామి జాతర మహోత్సవం అంగరంగ వైభవంగా జరిగింది. ఆలయ చైర్మన్ కే. శేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో జాతర మహోత్సవాన్ని భక్తిశ్రద్ధలతో నిర్వహించారు.ఈ జాతరలో ఒగ్గు కళాకారులు మల్లన్న స్వామి చరిత్రను అద్భుతంగా ఆవిష్కరించగా, అగ్నిగుండాలు, బోనాల సమర్పణ కార్యక్రమాలు భక్తులను విశేషంగా ఆకట్టుకున్నాయి. భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామివారికి బోనాలు సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పటాన్చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి హాజరై గుండ్ల మల్లన్న స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ నిర్వాహకులు ఎమ్మెల్యేకు శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ జాతర మహోత్సవంలో పెద్ద కంజర్ల గ్రామ పెద్దలు, గ్రామస్తులు, పరిసర గ్రామాల ప్రజలు భారీ సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.





# వైభవంగా మల్లికార్జున స్వామి కళ్యాణం

కళ్యాణ వేడుకల్లో పాల్గొన్న ప్రకాష్ గౌడ్

జ్ఞానేశ్వర్ ముదిరాజ్. తోకల శ్రీనివాస్ రెడ్డి. కార్తీక్ రెడ్డి తదితరులు

భక్తులకు అన్నదానం నిర్వహించిన పగడాల శ్రీనివాస్ గౌడ్

**శంషాబాద్. ఫిబ్రవరి 1నీలగిరి వార్త**

మున్సిపాలిటీ పరిధిలోని కొత్వాల్ గూడ మల్లన్న స్వామి ఆలయంలో మల్లికార్జునస్వామి కల్యాణోత్సవం ఆదివారం ఘనంగా నిర్వహించారు. కోత్వాలు కూడా గ్రామంలోని మల్లన్న గుట్టపై ప్రతి ఏటా కన్నుల పండుగగా నిర్వహించే స్వామివారి కల్యాణ వేడుకల్లో రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్. రాష్ట్ర ముదిరాజ్ కార్పొరేషన్ చైర్మన్ బి జ్ఞానేశ్వర్ ముదిరాజ్. మైలార్దేవపల్లి కార్పొరేటర్ రాజేంద్రనగర్ నియోజకవర్గం బిజెపి ఇన్చార్జ్ తోకల శ్రీనివాస్ రెడ్డి. టిఆర్ఎస్ పార్టీ రాజేంద్రనగర్ ఇన్చార్జ్ పట్లోళ్ల కార్తీక్ రెడ్డి స్వామివారి కల్యాణోత్సవంలో పాల్గొన్నారు. పూజలో పాల్గొన్న అనంతరం పండితులు వారికీ వేద ఆశీర్వచనాలు అందజేశారు. శివసత్తులు మల్లన్న గీతాలను ఆలపిస్తూ నృత్యాలు చేశారు . గ్రామానికి చెందిన యువకులు యువకులు, మహిళలు వృద్ధులు, చిన్నారులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా భక్తులకు స్థానిక మాజీ కౌన్సిలర్ మాజీ సర్పంచ్ పగడాల లక్ష్మి శ్రీనివాస్ గౌడ్ అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ నాయకులు గుర్రంపల్లి ప్రసన్న లింగం యాదవ్. గణేష్ గుప్తా. దూడల వెంకటేష్ గౌడ్. కొలను మహేందర్ రెడ్డి. బండి గోపాల్ యాదవ్. మేకల వెంకటేష్ ముదిరాజ్. అజయ్.



బూర్కుంట సతీష్. కొనమల్ల శ్రీనివాస్. కులను ప్రదీప్ రెడ్డి .. కొత్త కాపు రాజిరెడ్డి. మునగాల రాజిరెడ్డి. బాతుకు శ్రీనివాస్ యాదవ్. దేవేందర్. పగడాల సిద్దేశ్వర్ గౌడ్. జ్ఞానేశ్వరి యాదవ్. శ్రీనివాస్ యాదవ్ , సిద్ధాంతి కృష్ణ. కర్ణం జగదీశ్వర్ యాదవ్.. శేఖర్ గుప్తా. రాజు యాదవ్. మిట్టు. నయీముద్దీన్ తదితరులు పాల్గొన్నారు.ఆలయ కమిటీ సభ్యులు అతిథులను శాలువాలతో సన్మానించి ప్రసాదాలు అందజేశారు.

# నేటి ప్రజావాణి కార్యక్రమం రద్దు

ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్

**నీలగిరి వార్త జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 1**



జిల్లా సమీకృత కార్యాలయాల సము దాయ ంలో ప్రతీ సోమవారం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమాన్ని రద్దు చేసినట్లు ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఒక ప్రకటనలో తెలిపారు. సమస్యల పరిష్కారం కోసం ప్రజల నుండి వినతులను స్వీకరించే ప్రజావాణి కార్యక్ర మాన్ని మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో రద్దు చేసినట్లు పేర్కొన్నారు. ప్రజావాణి కార్య క్రమం రద్దయిన విషయాన్ని జిల్లా ప్రజలు గమనించాలని సూచించారు. ఎన్నికల కోడ్ ముగిసేంతవరకు ప్రజావాణి కార్యక్రమము ఉండదని ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ స్పష్టం చేశారు.

# నాలుగు కోర్టుల భవన సముదాయానికి శంకుస్థాపన

**నీలగిరి వార్త రామన్నపేట మండలం ఫిబ్రవరి 01**

యాదాద్రి భువనగిరి జిల్లా రామన్నపేటలో నాలుగు కోర్టుల భవన సముదాయానికి జస్టిస్ పి శ్యామ్ కోసి కే శరత్ శంకుస్థాపన చేయడం జరిగింది.ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రజలకు అందుబాటులో న్యాయాన్ని తీసుకొచ్చే విధంగా కృషి చేస్తున్నామని ఆ విధంగా ఒక్కొక్క కార్యక్రమాన్ని చేసుకుంటూ ముందుకు తీసుకుపోతున్నామని అన్నారు. జస్టిస్ కూనూరు లక్ష్మణ్ మాట్లాడుతూ రామన్నపేటలో భవన సముదాయం త్వరగా నిర్మించి అందుబాటులోకి తీసుకురావాలని,నిర్మాణం లో అనేక ఆటంకాలు ఉంటాయని వాటన్నిటినీ అధిగమించి పూర్తిచేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో హైకోర్టు న్యాయమూర్తులు జస్టిస్ బి విజయసేన్ రెడ్డి ,జస్టిస్ సృజన, కళాసికం, జస్టిస్ నర్సింగరావు నందికొండ, జస్టిస్ వాకిటి రామకృష్ణారెడ్డి, కలెక్టర్ హనుమంత రావు,ఎస్పీ అఖిలేష్,సీనియర్ సివిల్ జడ్జ్ సబిత, జూనియర్స్ సివిల్ జడ్జ శిరీష, బార్ అసోసియేషన్ అధ్యక్షులు ఎండి మజీద్ సీనియర్ న్యాయవాదులు యపల కృష్ణారెడ్డి, అశోక్ కుమార్,కంపాటి యాదగిరి ఉపాధ్యక్షులు యాదాసు యాదయ్య,ప్రధాన కార్యదర్శి నకిరేకంటి మొగులయ్య,జినుకల ప్రభాకర్, హనుమంతు గౌడ్,రామ దాసు ,ప్యానల్ లాయర్ మామిడి వెంకటరెడ్డి ,ఏజిపి సుక్క శ్రవణ్ కుమార్ ,బి అశోక్ కుమార్, జగతయ్య, డేవిడ్, బాలరాజు,దినేష్, శ్రీశైలం ,స్వామి, రమేష్, అజీజ్, జితేందర్ తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా శ్రీ సాయిబాబా కి కోటి పుష్పార్చన

**జగిత్యాల టౌన్ ఫిబ్రవరి 01 నీలగిరి వార్త**

జగిత్యాల పట్టణంలోని స్థానిక కృష్ణానగర్ యందు గల శ్రీ షిరిడి సాయిబాబా ఆలయంలో ఆదివారం పౌర్ణమి సందర్భంగా శ్రీమాన్ నంబి వేణుగోపాల చార్య కౌశిక పర్యవేక్షణలో బ్రహ్మశ్రీ విషు శర్మ చే శ్రీ షిరిడి సాయిబాబా కు అందమైన పలు రకాల పుష్పాలతో భక్తుల స్వహస్తాల మీదుగా కోటి పుష్పార్చన కార్యక్రమం కన్నుల పండుగగా సాగింది. అధిక సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు. అనంతరం బాబా వారికి హారతి నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ధర్మకర్తలు డాక్టర్ సతీష్ కుమార్, నాగుల కిషన్ గౌడ్, మార కైలాసం, ఒద్దినేని పురుషోత్తంరావు, కడాలి రామ కృష్ణ, కళాశ్రీ గుండేటి రాజు, తవుటు రాంచంద్రం, ఆలయ పూజారులు గుండయ్య, నీరజ్ పండిత్, తిరుపతి గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



# బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ప్రభుత్వ దిష్టిబొమ్మ దగ్ధం

**నీలగిరి వార్త రామన్నపేట మండలం ఫిబ్రవరి 01**

యాదాద్రి భువనగిరి జిల్లా రామన్నపేట మండల కేంద్రంలో బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర సాధకుడు తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ ని సిట్ విచారణకు ప్రభుత్వం పిలవడం ప్రజాస్వామ్యానికి విరుద్ధమని రాజకీయ కక్షతో విచారణ పేరుతో వేధించడం తగదని కెసిఆర్ ప్రతిష్టను దెబ్బతీయాలని ఉద్దేశంతో ఈ సీట్ విచారణ చేస్తున్నారని బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో నిరసన వ్యక్తం చేసి ప్రభుత్వ దిష్టిబొమ్మను దగ్ధం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు పోషబోయిన మల్లేశం, మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బందెల రాములు, వివిధ గ్రామాల సర్పంచులు కోనూరు సాయికుమార్, పులిపలుపుల సునీత వీరస్వామి, మాజీ ఎంపీటీసీలు వేమవరం సుధీర్ బాబు, పున్న వెంకటేశం, ఎండి ఆమీర్, జిల్లా నాయకులు కన్నెబోయిన బలరాం, బద్దుల రమేష్, ఎస్.కె చాంద్, పట్టణ కార్యదర్శి జాడ సంతోష్,యువజన విభాగం మండల అధ్యక్షుడు బత్తుల వెంకన్న, జనంపల్లి ఉపసర్పంచ్ చొప్పరి నరసింహ నాయకులు మిరియాల మల్లేశం, గంగుల రాఘవరెడ్డి, నక్క నరేందర్, నల్ల సైదులు, నక్క రాములు, బొడ్డుపల్లి రాజు, మధ్యపూరి ఐలయ్య, మేకల రాములు, ఆవుల శ్రీధర్, జాల అమరేందర్ రెడ్డి,నక్క రాంనర్సయ్య, మాంద్ర ఉపేందర్, నోముల గణేష్, కల్లూరి నరేష్, గట్టు శేఖర్, వంగాల సాయికుమార్,కొసని అంజయ్య, ఏషబోయిన బిక్షం, ఎర్రబోయిన గోపాల్, కోనేటి యాదయ్య, ఎర్రబోయిన సత్తయ్య తదితరులు పాల్గొనడం జరిగింది.



# మల్లన్న స్వామి కళ్యాణానికి విచ్చేసిన అతిథులను సన్మానించిన గుర్రంపల్లి లింగం యాదవ్



**శంషాబాద్. ఫిబ్రవరి 1.నీలగిరి వార్త**



శంషాబాద్ మండలంలోని కొత్వాల్ గూడ గ్రామంలో జరుగుతున్న మల్లన్న స్వామి కళ్యాణం సందర్భంగా విచ్చేసిన అతిథులను స్థానిక మాజీ సర్పంచ్ గుర్రంపల్లి ప్రసన్న లింగం యాదవ్ ఘనంగా సన్మా నించారు.. మల్లన్న స్వామి కళ్యాణం సందర్భంగా గ్రామంలో జాతర మహోత్సవాన్ని నిర్వహిస్తున్నారు. స్వామి వారి కళ్యాణం కన్నుల పండుగగా భక్తిశ్రద్ధలతో నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా స్వామివారి ఆశీర్వాచనాలు తీసుకోవడానికి విచ్చేసిన ముఖ్య అతిథులకు ఆలయ కమిటీ తరఫున మాజీ సర్పంచ్ గుర్రంపల్లి ప్రసన్న లింగం యాదవ్ శాలువాలతో సన్మానించారు . రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్.. ముదిరాజ్ కార్పొరేషన్ చైర్మన్ బి జ్ఞానేశ్వర్ ముదిరాజ్. రాజేంద్రనగర్ నియోజకవర్గం బిజెపి ఇంచార్జ్ తోకల శ్రీనివాసరెడ్డి.. రాజేంద్రనగర్ నియోజకవర్గం టిఆర్ఎస్ ఇంచార్జ్ పట్లోళ్ల కార్తీక్ రెడ్డి. నార్సింగి కాంగ్రెస్ పార్టీ నాయకుడు అశోక్ యాదవ్ తదితరులను ఆయన శాలువాలతో సన్మానించి స్వామివారి ప్రసాదాలను అందజేశారు.

# ప్రజల మధ్య విబేధాలు సృష్టిస్తున్న కల్వకుంట్ల

## కోరుట్ల, మెట్ పల్లి పురపోరులో "కారు"కు అభ్యర్థుల కరువు, హస్తం జెండా ఎగురవేస్తాం

## అపోహలు సృష్టిస్తే అక్రమాస్తులు బయటకు తీస్తాం

## కాంగ్రెస్ పార్టీ సీనియర్ రాష్ట్ర నాయకులు జువ్వాడి కృష్ణారావు

**కోరుట్ల, ఫిబ్రవరి 1: నీలగిరి వార్త**

సుద్దపూస మాటలు చెబుతూ ప్రజల మధ్య విబేధాలు సృష్టిస్తూ కొంతకాలంగామోస పూరిత మాటలతో ప్రజలను మభ్య పెడుతున్నది కల్వకుంట్ల కుటుంబమని అభివృద్ధి పేర మీరు చేస్తున్న అక్రమాలను ప్రజలు చూస్తున్నారని ప్రజల మధ్య విభేదాలు సృష్టిస్తే ఊరుకునేది లేదని మీ అయ్య అవినీతి, అక్రమ సంపాదనను బయటకు కక్కిస్తామని రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు హెచ్చరించారు. కోరుట్ల పట్టణశీలోని జువ్వాడి భవన్ లో ఆదివారం విలేకరుల సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు జువ్వాడి కృష్ణారావు మాట్లాడుతూ కోరుట్ల నియోజకవర్గంలో ప్రజలు అన్నదమ్ముల్లా కలిసి మెలిసి ఉంటే మున్సిపల్ ఎన్నికల్లో ప్రజల మధ్య అపోహాలు సృష్టించి ఎన్నికల్లో లబ్ధి కోసం శాంతిభద్రతల సమస్యను తలెత్తెలా కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ దుర్మార్గపు ఆలోచనలు చేస్తే మున్సి"పోల్స్"లో "కారు"ను కనుమరుగు చేస్తారని అందుకు నిదర్శనం సర్పంచ్ ఎన్నికల్లో బిఆర్ఎస్ కు గుణపాఠం చెప్పారని అదే తరహా మున్సిపల్ ఎన్నికల్లో పునరావృతం అవుతుందన్నారు. గత మున్సిపల్ ఎన్నికల్లో కోరుట్ల మున్సిపాలిటీలో కాంగ్రెస్ పార్టీకి చెందిన 15 మంది కౌన్సిలర్లు గెలిస్తే టిఆర్ఎస్ పార్టీ నుండి ఎనిమిది మంది కౌన్సిలర్లు గెలిచినప్పుడు మీ అయ్య కల్వకుంట్ల విద్యాసాగర్ రావు రౌడీయిజంతో దుర్మార్గంగా కోరశీ లేదనే సాకుతో ముగ్గురు కాంగ్రెస్ కౌన్సిలర్లను అక్రమంగా చేర్చుకొని టిఆర్ఎస్ పార్టీ వ్యక్తిని చైర్ పర్సన్ ప్రకటించుకున్న చరిత్ర మరిచారా గత జడ్పిటిసి ఎన్నికల్లో కోరుట్ల జెడ్పిటిసి అభ్యర్థిగా కాంగ్రెస్ నుండి పోటీ చేసిన వ్యక్తిని నామినేషన్ వేయకుండా బెదిరించి గుండా రాజకీయానికి తెరతీసిన చరిత్ర మీది కాదా అని ప్రశ్నించారు నేడు మీదుర్మార్గాలు సాగవని ప్రజలు తగిన బుద్ధి చెబుతారని ఈ ఎన్నికల్లో మీకు డిపాజిట్లు కూడా దక్కవని పోటీ చేసే అభ్యర్థులు మీకు కరువయ్యారని అందుకే ఇలాంటి దుర్మార్గాపు ఆలోచన చేస్తున్నారని ఎమ్మెల్యే సంజయ్ పై జువ్వాడి కృష్ణారావు తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. కోరుట్ల ఎమ్మెల్యేగా మీ తండ్రి ఉన్నప్పుడు ఎకీన్ పూర్ లో నిర్మించిన బ్రిడ్జి మీ అవినీతి దాహానికి నిర్మాణ దశలోనే పిల్లర్ కుంగి పోయిందని గుర్తు



చేశారు. ప్రజాధనం దుర్వినియోగం చేశారని కోరుట్ల నియోజకవర్గంలో కోరుట్ల, మెట్ పల్లి మున్సిపల్ ఎన్నికల్లో చేతి గుర్తుకు ఓటు వేసి కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించి మున్సిపల్ పై కాంగ్రెస్ జెండా ఎగురవేయాలని కోరారు.అధికార పార్టీ ప్రభుత్వానికి అండగా ఉంటే రానున్న రోజుల్లో మున్సిపాలిటీలన్నీ అభివృద్ధి చెందుతాయని, కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిపించాలని కాంగ్రెస్ పార్టీ సీనియర్ రాష్ట్ర నాయకులు జువ్వాడి కృష్ణారావు విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో కోరుట్ల వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పొన్నాల అంజిరెడ్డి, కోరుట్ల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొంతం రాజం, కోరుట్ల నియోజక వర్గ యువజన కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు ఏలేటి మహిపాల్, కోరుట్ల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఇంద్రాల హరీష్, కోరుట్ల మార్కెట్ కమిటీ డైరెక్టర్ అయ్యూబ్, మాజీ జెడ్పిటిసి సభ్యులు తోట గంగాధర్, శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయ చైర్మన్ ఎతిరాజం నర్సయ్య, కాంగ్రెస్ పార్టీ నాయకులు చిట్యాల లక్ష్మీనారాయణ, మరిపెల్లి జనార్ధన్, తెడ్డు విజయ్ సుమన్, అయిండ్ల గణేష్, గుర్రాల ప్రవీణ్, సోగ్రాభి, ఏఆర్ అక్బర్, కాంగ్రెస్ పార్టీ వివిధ హోదాల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# కెసిఆర్ ను వేధించడాన్ని నిరసిస్తూ జూకల్ లో ఆందోళన

**శంషాబాద్. ఫిబ్రవరి 1. నీలగిరి వార్త**

బిఆర్ఎస్ పార్టీ పిలుపు మేరకు శంషాబాద్ మండలంలోని జూకల్ గ్రామంలో నిరసన ప్రదర్శన నిర్వహించారు. ఫోన్ టాపింగ్ కేసులో కేసీఆర్ ను ఇరికించాలని కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న కుట్రలకు నిరసనగా బిఆర్ఎస్ గ్రామ కమిటీ అధ్యక్షుడు పోరెడ్డి జంగారెడ్డి.. సీనియర్ నాయకుడు రాళ్ల బండి ప్రసాద్ గౌడ్ ఆధ్వర్యంలో ఆదివారం నిరసన ప్రదర్శన నిర్వహించారు. మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ కు సిట్ నోటీసులు పంపడాన్ని నిరసిస్తూ గ్రామంలో నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన వ్యక్తం చేశారు. తెలంగాణ సాధించిన వ్యక్తి రెండుసార్లు ముఖ్యమంత్రి రాష్ట్రాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేసిన కేసీఆర్ ను రాజకీయ కక్షలతో వేధించడం సరికాదని నినాదాలు చేశారు. మున్సిపల్ ఎన్నికల్లో టిఆర్ఎస్ పార్టీని ఎదుర్కొనే సత్తా లేక పార్టీ నాయకులను వేధింపులకు గురి చేస్తున్నారని వారు ఆరోపించారు. అధికారాన్ని అడ్డం పెట్టుకొని కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న కుట్రలను ప్రజలకు వివరిస్తూ కేసీఆర్ పైన కాంగ్రెస్ పార్టీ చేస్తున్న వేధింపులు మానుకోవాలని హెచ్చరించారు. అధికార కాంగ్రెస్ పార్టీ తప్పుడు ప్రచారాలు చేస్తూ టిఆర్ఎస్ పార్టీని వేధింపులకు గురి చేస్తున్నదని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఫోన్ టాపింగ్ కేసులో కేసీఆర్ను వెతికించాలని చూస్తూ జారీ చేసిన నోటీసులను వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సీనియర్ నాయకులు. యువజన విభాగం నాయకులు పాల్గొన్నారు..



# ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ప్రజలు బుద్ధి చెబుతారు

## సీఎం దిష్టిబొమ్మ దగ్ధం చేసిన బీఆర్ఎస్ శ్రేణులు

**నీలగిరి వార్త చండూరు మండలం ఫిబ్రవరి 1**

నల్గొండ జిల్లా చండూరు మండలం లోని వివిధ గ్రామాలలో ఆదివారం రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మ దహనం చేశారు.బిఆర్ఎస్ అధినేత తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ పై రేవంత్ రెడ్డి సర్కార్ చేస్తున్న రాజకీయ కక్ష సాధింపు చర్యలపై చండూరు మండలం బిఆర్ఎస్ నాయకులు ఆగ్రహం వ్యక్తం చేశారు.ఫోన్ టాపింగ్ కేసు పై ఆదివారం కేసీఆర్ సీట్ విచారించి నేపథ్యంలో మండల వ్యాప్తంగా నిరసనలు ధర్నాలు చేయడం జరిగింది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మ దగ్నం చేసి ఆందోళన తెలిపారు.రోడ్లపై నిరసన వ్యక్తం చేస్తూ కాంగ్రెస్ ప్రభుత్వంకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు.ఎన్నికల ముందు ఇచ్చిన 6 గ్యారంటీలు అమలు చేయడం చేతకాక తెలంగాణ ప్రజలను మభ్య పెట్టడానికి రోజుకు ఒక నాటకం ఆడుతున్నారని ఇదేవిధంగా కాంగ్రెస్ సర్కార్ రేవంత్ రెడ్డి కక్షపూరిత చర్యలకు పాల్పడితే రానున్న రోజుల్లో తెలంగాణ ప్రజలు వీరికి బుద్ధి చెప్పడం ఖాయమని పలువురు అభిప్రాయపడ్డారు. చండూరు మండలంలోని వివిధ గ్రామాలలో బిఆర్ఎస్ సర్పంచులు,గ్రామ శాఖ అధ్యక్షులు,మండల నాయకులు కార్యకర్తలు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



# దొంగలు తిరుగుతున్నారు జాగ్రత్త

**నీలగిరి వార్త చండూరు మండలం ఫిబ్రవరి 1**

నల్గొండ జిల్లా చండూరు మున్సిపల్ కేంద్రంలో భవాని శంకర్ నగర్ 1వ వార్డులో శనివారం రాత్రి సుమారు 11:30 నిమిషాల సమయం కల్లెట్ల వెంకటమ్మ ఇంట్లోకి గేటు దూకి ఇంటి లోపలికి ప్రవేశించే ప్రయత్నంలో ఇంటి యజమాని శబ్దం విని కేకలు వేయడంతో కేకలు విన్న చుట్టుపక్కల వారు వచ్చేసరికి దొంగ పారిపోవడం జరిగిందని చుట్టుపక్కల వారు తెలియజేయడం జరిగింది. ఉదయం వేళలో వీధులలో తిరుగుతూ రాత్రి సమయంలో దొంగతనాలకు పాల్పడుతున్నారని,జనవరి నెలలో మున్సిపల్ కార్యాలయం ఎదురుగా ఉన్న చెప్పుల దుకాణంలో దొంగతనం చేయడం జరిగింది.మున్సిపల్ ప్రజలు అప్రమత్తతో ఉండాలిని,రాత్రి సమయంలో పోలీస్ నిఘా ఏర్పాటు చేయాలని,మున్సిపల్ ప్రజలు కోరుతున్నారు.



# మహేశ్వరికి డాక్టరేట్ ప్రధానం

**నీలగిరి వార్త వలిగొండ మండలం ఫిబ్రవరి 01**



మండలంలోని కేర్చి పల్లి గ్రామానికి చెందిన ఎన్జీ కళాశాల ఒప్పంద అధ్యాపకురాలుగా విధులు నిర్వహిస్తున్న మద్దెల మహేశ్వరి కి డాక్టర్ రేటు లభించింది. రాజస్థాన్ కు చెందిన జగదీష్ ప్రసాద్ జబర్మల్ త్రిబ్రేవాలా యూనివర్సిటీలో డాక్టర్ ఇమ్రాన్ ఖాన్ పర్యవేక్షణలో ఎస్ స్టడీ ఆన్ ఆక్వాటిక్ ఇన్సెక్ట్ అండ్ ఇకాలాజికల్ బెనిఫిట్ అనే అంశంపై జంతు శాతంలో పరిశోధన చేశారు. అందుకుగాను జేజేటి యూనివర్సిటీ డాక్టరేట్ ప్రధానం చేసినట్లు మహేశ్వరి ఆదివారం తెలిపారు గ్రామ ప్రజలు కుటుంబ సభ్యులు స్నేహితులు ఆమెకు అభినందనలు తెలిపారు.

# బలూచిస్తాన్‌లో కాల్పులు.. భారత్ హస్తం ఉందన్న పాక్.. ఖండించిన భారత్

బలూచిస్తాన్‌లో బీఎల్‌ఏ (బలూచిస్తాన్ లిబరేషన్ ఆర్మీ) తిరుగుబాటుదారులు, పాకిస్తాన్ ఆర్మీకి మధ్య శనివారం కాల్పులు జరిగిన సంగతి తెలిసిందే. ఈ ఘటనలో 92 మంది ఉద్యమకారులు, 15 మంది పాక్ పౌరులు మరణించినట్లు పాక్ అధికారులు వెల్లడించారు. అయితే, బీఎల్‌ఏ కాల్పుల వెనుక భారత్ హస్తం ఉందని పాక్ ఆరోపించింది. పాక్ మంత్రి మోహ్సిన్ నఖ్వీ ఈ ఆరోపణలు చేశాడు.కానీ, ఈ ఆరోపణలను భారత్ తిప్పికొట్టింది. ఈ మేరకు భారత విదేశీ వ్యవహారాల శాఖ ఆదివారం ఒక ప్రకటన విడుదల చేసింది. బలూచిస్తాన్ తిరుగుబాటుదారుల విషయంలో ఇండియాపై పాక్ చేసిన ఆరోపణలను ఖండించింది. "ఇండియా విషయంలో ఆధారాలు లేకుండా పాక్ చేసిన ఆరోపణలను ఖండిస్తున్నాం. తమ సొంత తప్పిదాల్ని కప్పి పుచ్చుకోవడానికి, ఎప్పట్లాగే పాక్.. ఇండియాపై విమర్శల వ్యూహాన్ని అమలు చేసింది. తమ దేశంలో హింసాత్మక ఘటన జరిగిన ప్రతిసారి ఇలాంటి అర్థంలేని ఆరోపణలు చేసే బదులు.. ఆ ప్రాంతంలోని తమ ప్రజలు అడుగుతున్న డిమాండ్లపై దృష్టిపెట్టాలి. ఆ ప్రాంతంలో అణచివేత, హింస, క్రూరత్వం, మానవ హక్కుల ఉల్లంఘనలు జరిగాయనే సంగతి తెలిసిందే" అని భారత్ బదులిచ్చింది. బీఎల్‌ఏ శనివారం బలూచిస్తాన్ ప్రాంతంలోని 14 పట్టణాల్లో ఏకకాలంలో దాడి చేసింది. ఆపరేషన్ హెరాఫ్ 2.0 పేరుతో ఈ దాడికి పాల్పడింది.పాకిస్తాన్ భద్రతా సిబ్బంది లక్ష్యంగా ఆత్మాహుతి దాడులతోపాటు ఆయుధాలతో కూడా దాడి చేసింది. ఈ ఘటనలో తాము 84 మంది పాకిస్తాన్ భద్రతా సిబ్బందిని హతమార్చామని, 18 మందిని బందీలుగా తీసుకున్నామని బీఎల్‌ఏ వెల్లడించింది. సెంట్రల్ మిలిటరీ హెడ్ క్వార్టర్స్ సహా పలు ప్రభుత్వ స్థావరాల్ని స్వాధీనం చేసుకున్నామని తెలిపింది. పాక్ ఆర్మీ, బీఎల్‌ఏ మధ్య ఇంకా కాల్పులు కొనసాగుతున్నాయి.

# సమ్మక్క సారలమ్మకు మొక్కులు చెల్లించిన అంతర్గాం తాసిల్దార్..!!

## - అమ్మవార్ల ఆశీర్వాదం అందరిపై ఉండాలి : తూము రవీందర్ పటేల్

**నిలగిరి వార్త, పెద్దపల్లి జిల్లా ప్రతినిధి: జనవరి 01:**

ములుగు జిల్లా మేడారంలో కొలువై ఉన్న ఆదివాసీ దేవతలు సమ్మక్కసారలమ్మలను అంతర్గాం తాసిల్దార్ తూము రవీందర్ పటేల్ దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు చెల్లించారు. ఈ సందర్భంగా అమ్మవార్ల గద్దెల వద్ద ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించి, రాష్ట్ర ప్రజలంతా సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో, అష్ట ఐశ్వర్యాలతో ఉండాలని వేడుకున్నారు. అలాగే అమ్మవార్ల ఆశీర్వాదం ప్రతి ఒక్కరిపై ఉండి, అందరినీ చల్లగా చూడాలని ప్రార్థించారు.అంతేకాకుండా రామగుండం నియోజకవర్గ ప్రజలు సుఖశాంతులతో అభివృద్ధి చెందాలని అమ్మవార్లను వేడుకున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రజలకు తూము రవీందర్ పటేల్ శుభాకాంక్షలు తెలియజేశారు.





# కామారెడ్డి పట్టణంలో 26వ వార్డులో మొదలైన జనసేన అభ్యర్థిని పాదయాత్ర

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**



ప్రజల సమస్యలపై పోరాటానికి నాంది పలికిన జనసేన అభ్యర్థి సరిత మానేకర్ మాట్లాడుతూ మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో కామారెడ్డి మున్సిపాలిటీ 26 వ వార్డు నుండి జనసేన పార్టీ అభ్యర్థిగా పోటీ చేస్తున్నట్లు సరిత మానేకర్ ఆదివారం నాడు పాత్రికేయుల సమావేశంలో తెలిపారు.తన వార్డు పాదయాత్ర లో సమస్యలు ప్రస్తావిస్తూ మురికి కాలువలు ,వర్షాలకు పాడైన రోడ్లు ,వీధి లైట్ల సమస్యలను తెలుసుకున్నానని ఇట్టి సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారం చేయటం తన మొదటి పని అని గెలిచిన తర్వాత కచ్చితంగా ప్రజల్లో ఉంటూ ప్రజా సమస్యలు తీరుస్తూ వార్డు అభివృద్ధి కోసం పని చేయడం కోసమే కౌన్సిలర్గా పోటీ చేస్తున్నట్లు తెలిపారు.వార్డు ప్రజలు ఆశీర్వదించి గెలిపించి పనులు చేయించుకొని వార్డు అభివృద్ధిలో పాలుపంచుకోవాలని తెలిపారు.జనసేన పార్టీ నుంచి గాజు గ్లాసు గుర్తు కు ఓటు వేసి గెలిపించాలని ఆమె అభ్యర్థించారు.



# ఘనంగా చలమల్ల కృష్ణారెడ్డి జన్మదిన వేడుకలు

**నీలగిరి వార్త చండూరు మండలం ఫిబ్రవరి 1**

కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు చలమల కృష్ణారెడ్డి పుట్టినరోజు సందర్భంగా యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ మండలం దామర గ్రామంలోని ఆయన క్యాంప్ కార్యాలయంలో,నల్గొండ జిల్లా చండూరు మండల నాయకులు కలసి కృష్ణారెడ్డికి శు భాకాంక్షలు తెలియజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో మండల నాయకులు గండు వెంకట్ గౌడ్,పాలకూరి నాగరాజు, వడ్డేపల్లి భాస్కర్,సయ్యద్ జావిద్,వంగూరి యాదయ్య, గండూరి నరసింహ,ఆవుల అశోక్, అనంత నరసింహ, విష్ణు,శ్రీనివాస్ రెడ్డి,నాగేందర్, ఆలేటి నగేష్ తదితరులు పాల్గొనడం జరిగింది.



# షోలాపూర్ మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల్లో గెలుపొందిన గుర్రం సత్యనారాయణను

## - సన్మానించిన పద్మశాలి కుటుంబ సభ్యులు

**నీలగిరి వార్త యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో ఫిబ్రవరి 01**

యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు నియోజకవర్గం ఆత్మకూర్ (యం)మండల పరిధిలోని పల్లెర్ల గ్రామంలో చేనేత సహకార సంఘ భవనంలో షోలాపూర్ మున్సిపాలిటీ కార్పొరేషన్ ఎన్నికల్లో గ్రామ పద్మశాలి ముద్దుబిడ్డ గుర్రం సత్యనారాయణ 13 వ,వార్డు కార్పొరేటర్ గా విజయం సాధించిన శుభ సందర్భంగా పల్లెర్ల గ్రామానికి విచ్చేసిన సందర్భంగా పద్మశాలి కుల బంధువులు,బిజెపి గ్రామశాఖ నాయకులు,సర్పంచ్ తండ మంజుల నర్సింహ గౌడ్ దంపతులు,మాజీ సర్పంచ్ నాయిని నర్సింహారెడ్డి,గ్రామ ప్రముఖులు తదితరులు శాలువ కప్పి ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా కార్పొరేటర్ గుర్రం సత్యనారాయణ మాట్లాడుతూ,షోలాపూర్ మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల్లో కార్పొరేటర్ గా నా విజయం కేవలం పదవి లేదా వ్యక్తిత్వ విజయం కాదు అని ఇది నా బాల్య జ్ఞాపకాలకు, నా తల్లిదండ్రుల ఆశీస్సులు, నా కుటుంబ సభ్యుల సహకారం,వార్డు ప్రజలు నాపై ఉంచిన అపారమైన నమ్మకానికి దక్కిన గౌరవం అని అన్నారు.మేము షోలాపూర్ లో స్థిరపడిన మా పూర్వీకుల మూలాలు ఇక్కడే అని మా గుర్రం వారి కుటుంబ సభ్యులు ఇక్కడే వున్నారు. వారిని,కుల బంధువులను కలవడానికి వచ్చానని అన్నారు.పద్మశాలీలు రాజకీయంగా ఆర్థికంగా ఎదగాలని కోరారు. పద్మశాలీల కుటుంబాలకు అండగా ఉంటామని అన్నారు.కార్పొరేటర్ గా గెలిచిన నాకు బాధ్యత మరింత పెరిగిందని అన్నారు. ఈ కార్యక్రమం అనంతరం బిజెపి గ్రామశాఖ అభ్యర్థన మేరకు బిజెపి జెండాను ఆవిష్కరించారు.గ్రామంలోని గురుజును,సర్దార్ సర్వాయి పాపన్న విగ్రహాన్ని సందర్శించారు.గుర్రం వారి కుటుంబ సభ్యులను మర్యాద పూర్వకంగా కలుసుకొని వారి ఆశీస్సులు తీసుకున్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ తండ మంజుల నర్సింహ గౌడ్,మాజీ సర్పంచ్ నాయిని నర్సింహారెడ్డి,గ్రామ పంచాయతీ పాలక వర్గ సభ్యులు ఏలూరి సుదర్శన్ , పొడుగు భార్గవి సత్యనారాయణ,లోడి మణికాంత్ గౌడ్,ఆంబోజు కృష్ణ,చేనేత నాయకులు ఏలే విశ్వనాథం,పొడుగు వెంకటేష్,గుర్రం నారాయణ,గుర్రం వాసుదేవ్,సాయిని వెంకటేష్,సాయిని అశోక్, ఏలూరి వెంకటేష్,గుర్రం భిక్షపతి,గుర్రం సంతోష్,గుర్రం





మల్లేష్,పొడుగు సత్యనారాయణ,గుర్రం సుజాత,గుర్రం సునీత,బిజెపి నాయకులు ఎదుళ్ల మల్లారెడ్డి,గోరిపెల్లి మల్లారెడ్డి,వెంకన్న గౌడ్, రమేష్ గౌడ్,కార్పొరేటర్ సోదరులు గుర్రం లక్ష్మీ నారాయణ,గుర్రం చందు, షోలాపూర్ పద్మశాలి కులబంధువులు,చేనేత నాయకులు, కార్మికులు తదితరులు పాల్గొన్నారు .

# రాల్లగూడ రాఘవేంద్ర కాలనీ అధ్యక్షుడిగా మామిళ్ళ అర్జున్ యాదవ్ ఏకగ్రీవంగా ఎన్నిక

**శంషాబాద్. ఫిబ్రవరి 1. నీలగిరి వార్త**



శంషాబాద్ పట్టణంలోని రాల్లగూడ రాఘవేంద్ర కాలనీ సంక్షేమ సంఘం నూతన అధ్యక్షుడిగా మామిళ్ళ అర్జున్ యాదవ్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఆదివారం ఉదయం జరిగిన సంక్షేమ సంఘం సమావేశంలో పాల్గొన్న సభ్యులందరూ కలిసి అర్జున్ యాదవ్ను ఏకగ్రీవంగా ఎన్నుకుంటున్నట్లు తీర్మానించారు. ఉపాధ్యక్షుడిగా పులిమామిడి శ్రీకాంత్ గౌడ్. కోశాధికారిగా బంగ్లా సత్తా జి. ఆర్గనైజింగ్ సెక్రటరీగా పట్నం రామసుబ్బయ్య. ప్రధాన కార్యదర్శిగా పులిమామిడి సూర్యకిరణ్ గౌడ లను ఎన్నుకున్నట్లు ప్రకటించారు. కాలనీ సంక్షేమ సంఘం సభ్యులు జే. వేణుగోపాల్. జె. భిక్షపతి. జే కృష్ణ బి మోహన్ రెడ్డి. రాకేష్ రెడ్డి. ఎస్ సురేందర్ రెడ్డి ఎం శివారెడ్డి. హనుమంతు. ఆర్ వెంకటేష్ బీ మల్లేష్ బాలా చారి గణేష్ బ్రహ్మాచారి లడ్డు భీష్మాచారి రామ్మోహన్ తదితరులు పాల్గొన్నారు.. ఈ సందర్భంగా మామిళ్ళ అర్జున్ యాదవ్ మాట్లాడుతూ కాలనీ సంక్షేమానికి చిత్తశుద్ధితో కృషి చేస్తానని తెలిపారు. తనపై నమ్మకంతో అధ్యక్షుడిగా ఎన్నుకున్న వారికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు. కాలనీలో రోడ్లు అండర్ గ్రౌండ్ డ్రైనేజీ మంచినీటి సౌకర్యం వీధి దీపాలు ఏర్పాటుకు కృషి చేస్తానన్నారు. ప్రభుత్వంపై వత్తిడి తీసుకువచ్చి కనీస సౌకర్యాలు ఏర్పాటుకు తన వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు.



# రామ్ సేన యూత్ ఆధ్వర్యంలో ఆర్థిక సహాయం అందజేయిత

**నీలగిరి వార్త యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో ఫిబ్రవరి 01**

యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు నియోజకవర్గం ఆత్మకూర్(యం) మండలం సర్వేపల్లి గ్రామంలో నివసిస్తున్న మామిడి రాజ్ కుమార కి యాక్సిడెంట్ కావడం జరిగింది ఆదివారం ఇట్టి విషయం తెలుసుకున్న రామ్ సేన యూత్ అసోసియేషన్ సభ్యుల ఆధ్వర్యంలో 11,000 వేల రూపాయలు ఆర్థిక సహాయం అందించారు.ఇట్టి కార్యక్రమంలో పాల్గొన్న రామ్ సేన యూత్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



# భక్తిశ్రద్ధలతో ద్వాదశ జ్యోతిర్లింగ మహా పడిపూజ

**శంషాబాద్. ఫిబ్రవరి 1. నీలగిరి వార్త**

శంషాబాద్ ప్రజల ఇలవేల్పు శ్రీ వెండికొండ సిద్దులగుట్ట ఆలయంలో ఆదివారం ద్వాదశ జ్యోతిర్లింగ మహా పడిపూజ భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. రాజు గురుస్వామి ఆధ్వర్యంల జ్యోతిర్లింగాల మహా పడిపూజ కార్యక్రమం జరిగింది. భారీ సంఖ్యలో శివ స్వాములు హాజరయ్యారు. శివ నామస్మరణతో భజన పాటలతో ఘనంగా పూజలు నిర్వహించారు. సిద్దుల గుట్ట వద్ద శివ స్వాములు ఏర్పాటు చేయడం జరిగింది. వివిధ గ్రామాల నుంచి శివసాములు శివ భక్తులు రావడం జరిగింది. వెండికొండ సిద్దేశ్వర ఆలయం పరిసర ప్రాంతాలు శివనామ స్మరణతో మారుమోగాయి.



# బీఆర్ఎస్ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ పై కాంగ్రెస్ సర్కార్ రాజకీయ వేధింపులకు వ్యతిరేకంగా, కాంగ్రెస్ ప్రభుత్వ వైఖరిని నిరసిస్తూ

**నాగర్ కర్నూల్ ఫిబ్రవరి 01 నీలగిరి వార్త**

కొల్లాపూర్ మాజీ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డి పిలుపు మేరకు పెద్దకొత్తపల్లి సర్పంచ్ బెటరి రేణుక- నాగరాజు ఆధ్వర్యంలో మండల కేంద్రం అంబేద్కర్ చౌరస్తా లో ర్యాలీ మరియు నిరసన ధర్నా కార్యక్రమం నిర్వహించడం జరిగింది. సీఎం రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మ దగ్ధం చేశారు . ఈ కార్యక్రమం లో బిఆర్ఎస్ పార్టీ నాయకులు మాజీ జెడ్పిటిసి సభ్యులు సింగారం వెంకటయ్య . చి న్నా కొత్తపల్లి టిఆర్ఎస్ నాయకులు గ్రామ సర్పంచ్ తోకల రాజేశ్వరి -విష్ణు యాదవ్. ఆదిరాల సర్పంచ్ కరుణాకర్ రెడ్డి . సాతాపూర్ సర్పంచ్ కట్ట వంశి గౌడ్ .రమేష్ రెడ్డి .మరియు అన్ని గ్రామాల సర్పంచ్ లు కార్యకర్తలు పాల్గొన్నారు.







# కెసిఆర్ పై కాంగ్రెస్ సర్కార్ రాజకీయ వేధింపులకు వ్యతిరేకంగా నిరసన కార్యక్రమం

**దండేపల్లి పిబ్రవరి-01 నీలగిరి వార్త**

బీఆర్ఎస్ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ పై కాంగ్రెస్ సర్కార్ రాజకీయ వేధింపులకు వ్యతిరేకంగా బిఆర్ ఎస్ పార్టీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపు మేరకు ఆదివారం మంచిర్యాల జిల్లా దండేపల్లి మండలకేంద్రంలో మండల పార్టీ ఆధ్వర్యంలో శాంతియుతంగా ఎక్కడికక్కడ నిరసన కార్యక్రమం చేపట్టారు ఈ సందర్బంగా పార్టీ మండల అధ్యక్షులు చుంచు శ్రీనివాస్ మాజీ వైస్ ఎంపీపీ పసర్తి అనిల్ పటేల్ పిఏసీఎస్ చైర్మన్ కాశానగొట్టు లింగన్న మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ పార్టీ అధినేత కేసీఆర్ పై కాంగ్రెస్ సర్కార్ అనుసరిస్తున్న అప్రజాస్వామిక, రాజకీయ కక్షసాధింపు చర్యలను నిరసిస్తూ రాష్ట్రవ్యాప్తంగా భారీ ఆందోళనలు చేపట్టాలని బీఆర్ఎస్ పార్టీ నేతలు పిలుపునిచ్చారు. ఈ మేరకు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, పిలుపుమేరకు ప్రభుత్వం ఉద్దేశపూర్వకంగానే కేసీఆర్ ని వేధిస్తోందని, రాజకీయ వేధింపుల్లో భాగంగా ఆయనను అవమానిస్తూ అమానుషంగా ప్రవర్తిస్తోందని మండిపడ్డారు. టెలిఫోన్ ట్యాపింగ్ పేరిట కట్టుకథలు సృష్టించి, ఇప్పుడు సిట్ (రా౫) విచారణ పేరుతో నోటీసులు జారీ చేయడం దుర్మార్గమైన మరియు నీచమైన వైఖరి అని అభివర్ణించారు.కాంగ్రెస్ ప్రభుత్వనికి నాయకులకు మంచి మనసు సత్రప్రవర్తన వచ్చేలా చూడాలని స్థానిక అంబేద్కర్ విగ్రహనికి వినతిపత్రం అందించారు ఈ కార్యక్రమం లో మండల బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు రైతులు పాల్గొన్నారు







# పరిపాలనచేతకాక (ఎస్.ఐ.టి.) అక్రమ కేసులు కబర్దార్ రేవంత్ రెడ్డి

## కడ్తాల్ మాజీ జెడ్పిటిసి లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర ఉపాధ్యక్షులు దశరథ్ నాయక్

**కల్వకుర్తి ఫిబ్రవరి 01 నీలగిరి వార్త**

కడ్తాల్ మండల కేంద్రంలో బీఆర్ఎస్ అధినేత,మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ గారిపై కాంగ్రెస్ సర్కార్ రాజకీయ వేధింపులకు వ్యతిరేకంగా రాష్ట్ర వ్యాప్త నిరసనలకు బీఆర్ఎస్ పిలుపు మేరకు కడ్తాల్ బి అర్ యస్ గ్రామ కమిటీ అధ్యక్షుడు రామకృష్ణ ఆధ్వర్యంలోలి పట్టణంలోని ప్రధాన చౌరస్తా వద్ద ధర్నా నిర్వహించి నిరసన కార్యక్రమం నిర్వహించారు ఇందులో ముఖ్యఅతిథిగా కడ్తాల్ మాజీ జెడ్పిటిసి దశరథ్ నాయక్ పాల్గొన్నారు.లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర ఉపాధ్యక్షులు దశరథ్ నాయక్ మాట్లాడుతూ కేసీఆర్ ని ముట్టుకుంటే రాష్ట్రం అగ్ని గుండంలా మారుతుందని కాంగ్రెస్ ప్రభుత్వాని కి పాలన చేతగాక పోతే దిగిపోవాలని,ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేర్చలేక, ప్రజల దృష్టి మళ్లించడానికి కేసీఆర్ గారిపై రాజకీయవేధింపులకుపాల్పడుతున్న కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ప్రజలే భూస్థాపితం చేస్తారని.కేసీఆర్ జోలికి వస్తే రేవంత్ రెడ్డిని, ఆయన కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ప్రజలే బొంద పెట్టడానికి సిద్ధంగా ఉన్నారని అలాగే తెలంగాణ సమాజం కూడా సిద్ధంగా ఉందన్నారు.ఈకార్యక్రమంలో మాజీ డైరెక్టర్ వీరయ్య మాజీ వైస్ ఎంపీపీ ఆనంద్ మాజీ సర్పంచ్ లక్ష్మీనరసింహారెడ్డి సర్పంచులు ప్రియా రమేష్ శీను నాయక్ రామ్ చంద్ నాయక్ చిట్టి రమేష్ నాయక్ మాజీ సర్పంచులు రవీందర్ రెడ్డి యాదయ్య సులోచన సాయిలు మాజీ ఎంపిటిసిలు మంజుల చంద్రమౌళి రంగయ్య ఉప సర్పంచ్ శ్రీనివాస్ గౌడ్ నాయకులు రమేష్ నరసింహ మహేష్ వెంకటేష్ శ్రీను గోపాల్ పాండు కోటియా వెంకటేష్ దాసు సంతోష్ ప్రవీణ్ నరేష్ శ్రీకాంత్ సురేష్ అంజి శ్రీకాంత్ ముత్యాలు మహేష్ రవి గోపాల్ చందు జగన్ శీను సరియా వెంకటేష్ నాగార్జున్ మోబిన్ బిఆర్ఎస్ మండల పార్టీ ప్రజా ప్రతినిధులు నాయకులు, బిఆర్ఎస్ నాయకులు, యువత, సోషల్ మీడియా వారియర్స్, కార్యకర్తలు అభిమానులు తదితరులు ఉన్నారు.



# ఆలయ కమిటీ ఆధ్వర్యంలో అన్నదానం

**వెల్గటూర్ ఫిబ్రవరి01 నీలగిరి వార్త**

మండల కేంద్రంలో ని శ్రీ రామ భక్త ఆంజనేయ స్వామి ఆలయంలో ఆదివారం పౌర్ణమి సందర్భంగా ఆలయ కమిటీ చైర్మన్ మెరుగు నరేష్ గౌడ్ ఆధ్వర్యంలో భక్తులకు అన్న ప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించారు.అంతకు ముందు భక్తులు పెద్ద సంఖ్యలో స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ప్రతి పౌర్ణమి కి ఆలయంలో ఒకరు అన్న దానం నిర్మావహించే వారు ఈ పౌర్ణమి కి అన్నదాత కు వీలు కాకపోవడంతో ఆలయ కమిటీ చైర్మన్ మెరుగు నరేష్ గౌడ్ ప్రత్యేక చోరువ తో ఆలయ కమిటీ ఆధ్వర్యంలో అన్న దాన వితరణ కార్యక్రమం చేపట్టారు.దీంతో భక్తులు, గ్రామ ప్రజలు.అన్నదాన కార్యక్రమం ఎత్తివేయకుండా నిర్వహించినందుకు సంతృప్తిని వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ మెరుగు మురళీ గౌడ్,గుమ్ముల అజయ్,సాగాని శ్రీనివాస్, సంకోజు సురేష్,కొప్పుల ప్రవీణ్, పందిరి వెంకటేష్, ఆలయ అర్చకులు నరసింహస్వామి, గ్రామ యువకులు, ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.



# అంబటి రాంబాబు వ్యాఖ్యలు అత్యంత హేయం బేషరతుగా క్షమాపణ చెప్పాలి టిడిపి నాయకులు

**కొవ్వూరు నీలగిరి వార్త ప్రతినిధి**

కొవ్వూరు : ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పై వైసిపిమాజీ మంత్రి అంబటి రాంబాబు చేసిన అనుచిత వ్యాఖ్యలపై కొవ్వూరు మండలం ఐ పంగిడిలో నిరసన తెలిపిన కూటమి నాయకులు వైసీపీ మాజీ మంత్రి అంబటి రాంబాబు దిష్టి బోమ్మ ను ఐ పంగడి సెంటర్లో ఏర్పాటు చేచి చెప్పులుతో కొట్టి ,తగల బెట్టి దహనం చేసిన కూటమి నాయులు ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ గతంలో నోరు పడేసుకున్నందుకే ప్రజలు వైసీపీని 11 సీట్లకు పరిమితం చేశారని, ఓడిపోయినా అంబటి రాంబాబుకు సిగ్గు రావడం లేదని మండి పడ్డారు. అంబటి రాంబాబు ఇష్టానుసారం ప్రవర్తిస్తూ ఒళ్ళు కొవ్వెక్కి మాట్లాడుతున్నారని, రాష్ట్రంలో వైసీపీ మళ్ళీ బూతుల సంస్కృతిని తెరపైకి తెస్తూ రాజకీయాన్ని కలుషితం చేస్తోందని, గొడవలు, హత్యలకు ప్రయత్నిస్తోందని ఆయన ఆరోపించారు. అంబటి రాంబాబు తన వ్యాఖ్యలను వెనక్కి తీసుకుని తక్షణమే బహిరంగ క్షమాపణ చెప్పాలి. ప్రజాస్వామ్య విలువలకు విరుద్ధంగా వ్యవహరిస్తున్న అంబటిని రాజకీయాల నుంచి బహిష్కరించాలని, వైసీపీ ఆయనను వెంటనే పార్టీ నుండి సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. "గతంలో అసెంబ్లీ సాక్షిగా చంద్రబాబు నాయుడు కుటుంబాన్ని అవమానించిన చరిత్ర అంబటిది. మీరు చేసిన పాపాలను ప్రశ్నిస్తే సమాధానం చెప్పలేక ఇలాంటి నీచ వ్యాఖ్యలు చేయడం అత్యంత హేయం" అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎంసి డైరెక్టర్లు జొన్న బాలకృష్ణ కొప్పాక విజయ్ కుమార్ గ్రామ కమిటీ అధ్యక్షుడు బొల్లా నాగరాజు నాయకులు పెరుగు పోతురాజు పెరుగు సాంబశివ సిరిబొమ్మల నరేష్ గ్ చౌటుపల్లి వీర్రాజు జొన్నకూటి గంగాజలం వీరమల్ల సూర్యం కొనకల్ల సత్యనారాయణ మైనం పందు కామన రవి బుడిగిన రత్నం రాజు కోమటి శివ సాలి గణేష్ చినమర్తి వెంకన్న వాసిరెడ్డి వెంకటేష్ పిట్టా మధుసూదన్ రావు కంచుమర్తి బాల శంకర పంతులు మాచవరపు హనుమంతరావు మరియు కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# మార్కాపురం జిల్లా ప్రజల సమస్యలపై కలెక్టరేట్ లో సోమవారం పరిష్కార వేదిక

**నీలగిరి వార్త: మార్కాపురం జిల్లా**




మార్కాపురం జిల్లా కలెక్టరేట్‌లో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం సోమవారం నిర్వహించనున్నట్లు జాయింట్ కలెక్టర్ పి. శ్రీనివాసులు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన ఒక ప్రకటన విడుదల చేస్తూ, సోమవారం ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 2 గంటల వరకు కలెక్టరేట్ కార్యాలయంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం జరుగుతుందని వెల్లడించారు.జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చే ప్రజలు తమకు ఉన్న భూసంబంధిత సమస్యలు, రెవెన్యూ, పింఛన్లు, రేషన్ కార్డులు, గృహాలు, ఉపాధి హామీ పథకం, విద్యుత్, తాగునీరు, రోడ్లు, సంక్షేమ పథకాలకు సంబంధించిన సమస్యలను ఈ వేదిక ద్వారా నేరుగా అధికారుల దృష్టికి తీసుకురావచ్చని జాయింట్ కలెక్టర్ పేర్కొన్నారు.ఈ కార్యక్రమం ద్వారా ప్రజల సమస్యలను ప్రత్యక్షంగా స్వీకరించి, వాటిపై తక్షణమే చర్యలు చేపట్టే విధంగా సంబంధిత శాఖల అధికారులకు ఆదేశాలు జారీ చేస్తామని ఆయన తెలిపారు. సమస్యల పరిష్కారంలో పారదర్శకతతో పాటు వేగం ఉండేలా చర్యలు తీసుకుంటామని చెప్పారు.మార్కాపురం జిల్లాలోని ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని జాయింట్ కలెక్టర్ పి. శ్రీనివాసులు విజ్ఞప్తి చేశారు. అర్జీదారులు తమ సమస్యలను పూర్తిగా, స్పష్టంగా అర్జీల రూపంలో రాసుకుని అవసరమైన ఆధార పత్రాలతో పాటు ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమానికి హాజరై అధికారులకు అందజేయాలని సూచించారు.ప్రజల నుండి అందిన అర్జీలను సంబంధిత శాఖల అధికారులకు పంపించి, వాటి పరిష్కారానికి ప్రత్యేక దృష్టి సారిస్తామని తెలిపారు. ప్రజల సమస్యలకు పరిష్కారం చూపడమే ఈ కార్యక్రమం ప్రధాన లక్ష్యమని జాయింట్ కలెక్టర్ వెల్లడించారు.

# ఘనంగా మడివాల మాచిదేవ జయంతి వేడుకలు

**- రజకులకు ఎల్లప్పుడూ అండగా ఉంటాం: వై. సీతారామిరెడ్డి...**

**మంత్రాలయం, ఫిబ్రవరి 1 నీలగిరి వార్త**

మంత్రాలయం లో మడివాల మాచిదేవ జయంతి వేడుకలను రజకులు వైభవంగా నిర్వహించారు. ఆదివారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వెనక భాగంలోని దేవాలయంలో వేడుకలను వైభవంగా నిర్వహించారు. ఈ వేడుకలకు వైఎస్సార్సీపీ రాష్ట్ర కార్య నిర్వాహక కమిటీ సభ్యులు వై.సీతారామిరెడ్డి , వైఎస్సార్సీపీ నేత వై.ధరణీ ధర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు.వీరికి రజకులు పెద్ద ఎత్తున ఘన స్వాగతం పలికారు. అనంతరం మడివాల మాచిదేవ విగ్రహంకు ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు తీర్చుకున్నారు.అనంతరం వారు మాట్లాడుతూ రజకులకు ఎల్లప్పుడూ అండగా ఉంటామని అంతే కాకుండా వారి దేవాలయ నిర్మాణానికి తమ వంతు సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు. మడివాల మాచిదేవ ఉరేగింపు రథంను వైఎస్సార్సీపీ రాష్ట్ర కార్య నిర్వాహక కమిటీ సభ్యులు వై. సీతారామిరెడ్డి జెండా ఊపి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్సీపీ మండల ఆధ్యక్షులు జి. భీమిరెడ్డి, ఇన్ చార్జ్ సివి.విశ్వనాథ్ రెడ్డి, సర్పంచ్ తెల్లబండ్ల భీమయ్య, రిటైర్డ్ తహసీల్దార్ వర్మ , సోమిరెడ్డి, వీకేసి రఘు, శివ కుమార్ మరియు అధిక సంఖ్యలో రజకులు పాల్గొన్నారు.



# పాదయాత్రతో మంత్రాలయం చేరుకున్న కర్ణాటక భక్తులు

**మంత్రాలయం, ఫిబ్రవరి 1 నీలగిరి వార్త**

మంత్రాలయం ప్రముఖ ఆధ్యాత్మిక పుణ్యక్షేత్రమెన మంత్రాలయంలో కొలువైన రాఘవేంద్రస్వామిని దర్శించుకునేందుకు కర్ణాటక రాష్ట్రం నుండి భక్తులు ఆదివారం పాదయాత్ర తో చేరుకున్నారు. కర్ణాటక రాష్ట్రంలోని బళ్లారి జిల్లా సింధనూర్ తాలూకా లోని తెక్కలకోటకు చెందిన శ్రీ గురు రాఘవేంద్ర స్వామి సేవా ట్రస్ట్ ఆధ్వర్యంలో సుమారు 7 వందల మంది భక్తులు శుక్రవారం ఉదయం 7 గంటలకు బయలుదేరి 120 కిలోమీటర్ల దూరం నుంచి మహిళలు చిన్నారుల కలిసి పాదయాత్ర చేపట్టిన వారు ఆదివారం సాయంత్రం 6 గంటలకు చేరుకున్నారు. ఈ సందర్భంగా ట్రస్ట్ సభ్యులు పుట్టస్వామి మాట్లాడుతూ గత 17 ఏళ్లుగా ట్రస్ట్ ద్వారా పాదయాత్ర చేస్తూ మంత్రాలయం వస్తున్నట్లు తెలిపారు. గ్రామ దేవత మంచాలమ్మను రాఘవేంద్రస్వామి మూల బృందావనాన్ని దర్శించుకొని మంగళవారం హారతులు స్వీకరించారు. అనంతరం పీఠాధిపతులు శ్రీ సుభుదేంద్రతీర్థుల ఆశిస్సులు పొందారు.



# మార్కాపురంలో గౌడ ఉద్యోగుల సంఘ సమావేశం ఏకగ్రీవంగా పదాధికారుల ఎన్నిక

**నీలగిరి వార్త :మార్కాపురం జిల్లా**

మార్కాపురం జిల్లా గౌడ ఉద్యోగుల సంక్షేమ సంఘం నూతన కమిటీ సమావేశం మార్కాపురంలోని శ్రీ లక్ష్మీనరసింహ స్వామి కల్యాణ మండపంలో ఘనంగా నిర్వహించారు. ఈ సమావేశానికి ఇల్లూరి రంగస్వామి గౌడ్ ఆధ్వర్యం వహించారు. గిద్దలూరు, ఎర్రగొండపాలెం, కనిగిరి నియోజకవర్గాలతో పాటు వివిధ ప్రాంతాల నుంచి గౌడ సంఘానికి చెందిన ఉద్యోగులు భారీ సంఖ్యలో హాజరయ్యారు.

ఈ సమావేశానికి బత్తిని శ్రీనివాసరావు గౌడ్ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, నూతనంగా ఏర్పడిన మార్కాపురం జిల్లాలో గౌడ ఉద్యోగుల సంక్షేమం, గౌడుల అభివృద్ధి, సంఘ పటిష్టత కోసం నిరంతరం కృషి చేయాలని పిలుపునిచ్చారు.అనంతరం పెద్దలు ఇల్లూరి రంగస్వామి గౌడ్ మాట్లాడుతూ, మార్కాపురం పట్టణంలో గౌడ భవన్ నిర్మాణం కోసం సుమారు 51 సెంట్ల స్థలాన్ని సేకరించామని తెలిపారు. ఆ స్థలంలో గౌడ భవన్ నిర్మాణానికి అందరూ కలిసి కృషి చేయాలని కోరారు. అలాగే అల్లూరి పోలేరమ్మ గుడి సమీపంలో కూడా స్థలాన్ని కొనుగోలు చేసినట్లు, అక్కడ కూడా నూతన నిర్మాణాలు చేపట్టాలనే ఆలోచన ఉందని వెల్లడించారు.

ఈ సమావేశంలో సభ్యుల ఏకాభిప్రాయంతో మార్కాపురం జిల్లా గౌడ ఉద్యోగుల సంక్షేమ సంఘం నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా కొమర వెంకటేశ్వర్లు గౌడ్‌ను ఎన్నుకోగా, ప్రధాన కార్యదర్శిగా మింగి నాగేశ్వరరావు గౌడ్ (గిద్దలూరు), జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీగా గజ్జ నాగరాజు గౌడ్ (మార్కాపురం), కోశాధికారిగా దొంత పోలయ్య గౌడ్ (ఎర్రగొండపాలెం), సహాయ కార్యదర్శిగా జూటూరి శ్రీనివాసులు గౌడ్‌ను ఎంపిక చేశారు.ఉపాధ్యక్షులుగా గోరా చెన్నయ్య గౌడ్ (కనిగిరి), దొంత లక్ష్మీ ప్రసన్న (ఎర్రగొండపాలెం), బత్తిని వెంకటేశ్వర్లు గౌడ్ (గిద్దలూరు), జూపల్లి వెంకటేశ్వర్లు గౌడ్ (పొదిలి)లను ఎన్నుకున్నారు. మండల జాయింట్ సెక్రటరీలుగా కంచర్ల గణేష్ గౌడ్ (యర్రగొండపాలెం), తుళ్లూరి రమణయ్య గౌడ్ (కనిగిరి), పిట్టా పుల్లారావు గౌడ్ (అర్ధవీడు) లను నియమించారు.కార్యవర్గ సభ్యులుగా వేములకొండ రాజేశ్వరి, చిలకా వెంకటసుబ్బయ్య గౌడ్, కంచర్ల రంగవరప్రసాద్ గౌడ్, మింగి ప్రసాద్ గౌడ్ (గిద్దలూరు), కంచర్ల కేశవ కుమారి, తాతా వెంకట శివ (ఎర్రగొండపాలెం), గజ్జ అంకయ్య గౌడ్ తదితరులను ఎంపిక చేశారు. చివరగా సభ్యుల ఏకాభిప్రాయంతో మార్కాపురం జిల్లా గౌడ ఉద్యోగుల సంక్షేమ సంఘ గౌరవ అధ్యక్షులుగా ఇల్లూరి రంగస్వామి గౌడ్‌ను ఎన్నుకున్నారు.ఈ సమావేశంలో దర్శి నియోజకవర్గం నుంచి కీర్తి గురువయ్య గౌడ్, ప్రకాశం జిల్లా గౌడ సంఘ అధ్యక్షులు తాత వెంకటేశ్వర్లు గౌడ్, బీసీ జేఏసీ చైర్మన్ మాదాసు రంగనాయకులు గౌడ్ (గిద్దలూరు), గౌడ సంఘ అధ్యక్షులు గజ్జ రంగనాయకులు గౌడ్, కంచర్ల శశి గౌడ్, కొమర వెంకటనరసింహారావు గౌడ్ (పేదారికట్ల), మార్కాపురం గౌడ సంఘ అధ్యక్షులు కొమర వెంకటనరసింహారావు గౌడ్, గజ్జ విట్టల్ గౌడ్, కంభం మండలం నుంచి పిట్టా నారాయణ గౌడ్, గోరా బాల రంగయ్య గౌడ్ తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



# కెసిఆర్ అంటే ఒక ఉద్యమ చరిత్ర 60 ఏళ్ల ఆకాంక్షను నెరవేర్చిన వీరుడు, ధీరుడు

**అలాంటి కెసిఆర్ ను ముట్టుకుంటే తెలంగాణ అగ్నిగుండమే**

**నెక్కొండ 01 ఫిబ్రవరి నీలగిరి వార్త**

కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన 420 హామీలు, 6 గ్యారంటీలు అమలు చేయడం చేతకాక పరిపాలన గాలికి వదిలేసి ఫోన్ ట్యాపింగ్ పేరుతో బీఆర్ఎస్ అధినేత మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు పై రాజకీయ వేధింపులకు పాల్పడుతోందని ఆరోపిస్తూ రాష్ట్ర వ్యాప్తంగా తలపెట్టిన నిరసనలో భాగంగా నర్సంపేట మాజీ శాసన సభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి ఆదేశాల మేరకు నెక్కొండ పట్టణంలోని అంబేద్కర్ సెంటర్‌లో బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో భారీ నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేసి, నల్లజెండాలతో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మాజీ ఎంపీపీ గటిక అజయ్ కుమార్ మాట్లాడుతూ కేసీఆర్‌కు పోలీసులు సిట్ నోటీసులు జారీ చేయడంపై రాష్ట్ర ప్రజలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారని ఇది రాజకీయ కక్ష సాధింపు చర్య అని అన్నారు. 60 ఏళ్ల కలను నెరవేర్చి 10 ఏళ్ల రాష్ట్ర పరిపాలన చేసిన ఉద్యమ చరిత్ర, గల్లి నుంచి ఢిల్లీ దాకా పోరాడిన వీరుడు, ధీరుడు అని అన్నారు. అలాంటి కేసీఆర్‌ను ముట్టుకుంటే రాష్ట్రం అగ్నిగుండంలా మారుతుందని హెచ్చరించారు. రెండు సంవత్సరాల క్రితం ఎమ్మెల్యే ఎన్నికల సమయంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో విఫలమైందని, తమ వైఫల్యాలను కప్పిపుచ్చు కోవడానికి ఫోన్ ట్యాపింగ్ పేరుతో కేసీఆర్‌తో పాటు బీఆర్ఎస్ నాయకులపై తప్పుడు కేసులు పెట్టి నోటీసులు జారీ చేస్తున్నారని తీవ్రంగా ఖండించారు. మేడారం సమ్మక్క సారాలమ్మ జాతరలో భక్తులు ఎదుర్కొన్న సమస్యలను దాచిపెట్టేందుకు పోలీస్ విచారణ పేరుతో కేసీఆర్‌ను ఇబ్బంది పెట్టడం సరికాదని ఆయన అన్నారు. అనంతరం మండల పార్టీ అధ్యక్షులు సంగని సూరయ్య మాట్లాడుతూ పాలన చేయలేక, ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేర్చలేక ఎగవేతలు, కూల్చివేతలు, కోతలు తప్ప కాంగ్రెస్ ప్రభుత్వం ఒక్క మంచి పని చేయలేదని, కావాలని సుప్రీంకోర్టు ఆదేశాలను ఉల్లంఘించారని అన్నారు. కెసిఆర్ ప్రజల హృదయాల్లో గూడు కట్టుకున్నారని అన్నారు. కేసీఆర్ జోలికి వస్తే రేవంత్ రెడ్డి ప్రభుత్వం తీవ్ర పరిణామాలను ఎదుర్కోవాల్సి ఉంటుందని హెచ్చరించారు.



# యువతపై నమ్మకంతో శ్రీకాంత్ గిద్దలూరికి ఐటీడీపీ కీలక బాధ్యతలు

**నీలగిరి వార్త : మార్కాపురం జిల్లా**

తెలుగు దేశం పార్టీ మార్కాపురం నియోజకవర్గానికి సంబంధించిన ఐటీడీపీ అసెంబ్లీ ప్రెసిడెంట్‌గా శ్రీకాంత్ గిద్దలూరిని పార్టీ అధిష్టానం అధికారికంగా నియమించినట్లు ప్రకటించింది. పార్టీ సిద్ధాంతాల పట్ల ఉన్న నిబద్ధత, సంస్థాగత కార్యక్రమాల్లో చురుకైన పాత్ర, యువతతో బలమైన అనుబంధాన్ని పరిగణనలోకి తీసుకుని ఈ బాధ్యతను ఆయనకు అప్పగించినట్లు పార్టీ వర్గాలు తెలిపాయి.ఇన్నాళ్లుగా పార్టీ కోసం అంకితభావంతో పనిచేస్తూ, సోషల్ మీడియా మరియు ఐటీ విభాగాల ద్వారా పార్టీ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంలో శ్రీకాంత్ కీలక పాత్ర పోషించారని నాయకులు పేర్కొన్నారు. ఆధునిక సాంకేతికతను వినియోగిస్తూ పార్టీ విధానాలు, ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు చేరువ చేయడంలో ఆయన చేసిన సేవలను గుర్తించి ఈ నియామకం చేసినట్లు తెలిపారు.ఈ నియామకం సందర్భంగా మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి, యువ నాయకులు కందుల విఘ్నేష్ రెడ్డి శ్రీకాంత్ గిద్దలూరికి శుభాకాంక్షలు తెలియజేశారు. మార్కాపురం నియోజకవర్గంలో ఐటీడీపీ విభాగాన్ని మరింత బలోపేతం చేసి, పార్టీ కార్యక్రమాలు, విధానాలు, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల్లోకి సమర్థవంతంగా తీసుకెళ్లాలని వారు ఆకాంక్షించారు. శ్రీకాంత్ గిద్దలూరి నాయకత్వంలో మార్కాపురం నియోజకవర్గంలో ఐటీడీపీ విభాగం మరింత క్రియాశీలకంగా పనిచేస్తుందని, యువతను పార్టీ వైపు ఆకర్షించడంలో కీలక పాత్ర పోషిస్తుందని పార్టీ నేతలు విశ్వాసం వ్యక్తం చేశారు. భవిష్యత్తులో పార్టీ బలోపేతానికి ఐటీ విభాగం ద్వారా వినూత్న కార్యక్రమాలు చేపట్టనున్నట్లు వారు తెలిపారు.

